LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,197 | పేజీలు -12 | బుధవారం - 12 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

### చరిత్ర మన్మోహన్ సింగ్‌ను గౌరవంగా గుర్తుంచుకుంటుంది: బొగ్గు కుంభకోణం కేసు క్లీన్ చిట్‌పై సోనియా గాంధీ



- మన్మోహన్ పై రాజకీయ దుష్ప్రచారాలకు తెరపడిందన్న సోనియా
- విచారణ కోర్టు తీర్పును సుప్రీంకోర్టు తప్పుపట్టడాన్ని స్వాగతించిన సోనియా

2లో

### యుద్ధ నేరాల కేసులో సిరియా మాజీ అధ్యక్షుడు అసద్‌కు మరణశిక్ష



- బషర్ అల్ అసద్‌కు మరణశిక్ష
- అసద్ తమ్ముడు మహెర్‌కూ అదే శిక్ష
- సమీప బంధువు అతీఫ్ నజీబ్‌కూ మరణశిక్ష

2లో

### నేతాజీ అస్థికల తరలింపు.. కుమార్తె పిటిషన్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు



- నేతాజీ అస్థికలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకురావాలని పిటిషన్
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేతాజీ కుమార్తె అనితా బోస్ పఫ్
- పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు
- గతంలో ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం

2లో



2లో

### ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే లక్ష్యం

- తెలంగాణ మోడల్ దేశానికే స్ఫూర్తిగా నిలుస్తుంది
- పేద పిల్లల కలలకు బలమైన పునాదులు వేయాలంటే నిజమైన సంకల్పం ఉండాలి: రేవంత్ రెడ్డి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయన్న రేవంత్

## పాతబస్తీ మెట్రో రైల్ పనులను
# వేగవంతం చేయాలి

### ఈ కారిడార్‌లో పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను ప్రారంభించాలి

- ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మెట్రో విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో విస్తరణ రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో రైల్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ పై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలిచ్చారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మెట్రో విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ కారిడార్‌లో పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ మెట్రోకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లను జత చేయాలని చెప్పారు. ఇందుకు అవసరమైన కోచ్‌ల కొనుగోలు ప్రక్రియకు చర్యలు తీసుకోవాలన్నారు. మెట్రో ఫేజ్-2లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు 7.5 కిలోమీటర్ల కారిడార్‌కు సంబంధిం చి ప్రస్తుత సాంకేతికతపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి, అవసరమైన సలహాలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ , సలహాదారులు రామకృష్ణా రావు , ఎన్వీఎస్ రెడ్డి మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ , అదనపు ఎండీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.





2లో

### చంద్రుడిపై శాశ్వత స్థావరం.. భారత్‌ను భాగస్వామిగా ఆహ్వానించిన నాసా

- మూన్ బేస్ కార్యక్రమంలో చేరాలని నాసా ఆహ్వానం
- చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద స్థావరం ఏర్పాటుకు ప్రణాళిక
- చంద్రయాన్-3 విజయంతో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు
- ఆర్టెమిస్ ఒప్పందం కింద సహకారం మరింత విస్తరణ
- ఇస్రో గగన్‌యాన్, స్పేస్ విజన్ 2047కు కొత్త ఆశలు

## 2025-26 రెండో త్రైమాసికంలో
# 10.7-శాతం వృద్ధిరేటు నమోదు

### ఏపీ ఆర్థిక వృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష

- సామాన్యుడిపై ధరల భారం వద్దు.. ఎల్ నినోను అధిగమించి 15శాతం వృద్ధి సాధించాలి
- ఎల్ నినో ప్రభావం, ధరల పెరుగుదలపై సీఎం ఆందోళన
- 15 శాతం వృద్ధిరేటు సాధించాలని అధికారులకు కొత్త లక్ష్యం
- సామాన్యుడిపై ధరల భారం పడకుండా కమిటీ ఏర్పాటుకు సూచన



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటూ సానుకూల వృద్ధిరేటుతో దూసుకెళ్తోంది. గడిచిన రెండేళ్లుగా జాతీయ సగటును మించి ప్రగతి సాధిస్తున్న ఏపీ, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. అయితే, ఈ సానుకూల వాతావరణంలోనూ ఎల్ నినో రూపంలో పొంచివున్న ముప్పును ముందుగానే పసిగట్టిన మిగతా 2 లో



2లో

### ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం.. ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం: మోదీ

- 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు
- ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని సూచన
- స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించాలని విజ్ఞప్తి
- 'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపు
- ఈ ఏడాది 'వందేమాతరం'కు ప్రత్యేక ప్రాధాన్యం





2లో

### 18 నుంచి అమల్లోకి..

- పార్కు చుట్టూ అండర్‌పాస్‌ల నిర్మాణం నేపథ్యంలో ఈ నిర్ణయం
- "కేబీఆర్ పార్కు చుట్టూ అవసరమైన ప్రదేశాల్లో సరైన లేన్ మార్కింగ్‌లు, లేన్ ఛేంజర్‌లు ఏర్పాట్లు చేశాం
- కీలకమైన కూడళ్లలో దిశానిర్దేశం చేసేందుకు ట్రాఫిక్ సైన్ బోర్డులు ఉంచాం



2లో

### మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతను ఆదుకుంటాం

- మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతకు మంత్రి లోకేశ్ హామీ
- బాధితులను స్వదేశానికి రప్పించాలని అధికారులకు ఆదేశం
- బ్యాంకాక్ ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులు



2లో

### సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారు

- సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై కేటీఆర్ సంచలన ఆరోపణలు
- టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ

## దళారుల వ్యవస్థను నిర్మూలించి, కళాకారులకు అండగా నిలవడమే లక్ష్యం

### హస్త కళాకారులకు నాణ్యమైన కలప సరఫరాపై పవన్ సమీక్ష

- హస్త కళాకారులకు అండగా ప్రభుత్వం.. లాభం లేకుండా కలప సరఫరాకు పవన్ ఆదేశం
- కేవలం నిర్వహణ ఖర్చులకే కలప అందించాలని ఆదేశం
- రాష్ట్రంలోని ఆరు ప్రాంతాల్లో క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు



అమరావతి: రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళాకారులకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి అవసరమైన నాణ్యమైన కలపను ఎటువంటి లాభాపేక్ష లేకుండా, అసలు ధరకే మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



### తప్పులకు 'ఏఐ'ని నిందిస్తే కుదరదు

## బ్యాంకులకు ఆర్బీఐ గట్టి హెచ్చరిక

ఢిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంలో బ్యాంకులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. 'ఏఐ' వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు సంబంధించి పూర్తి జవాబుదారీతనం బ్యాంకులదేనని, పొరపాటు జరిగినప్పుడు ఏఐ మోడళ్లను నిందించడం ఆమోదయోగ్యం కాదని గట్టిగా హెచ్చరించారు. మంగళవారం ముంబైలో ఫిక్కీ, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'ఫైబాక్ 2026' సదస్సులో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదైనా నిర్ణయం విషయంలో అంతిమ బాధ్యత బ్యాంకుదే తప్ప, సేవలు అందించిన వెండార్‌ది, అల్గారిథమ్‌ది కాదని మల్హోత్రా స్పష్టం చేశారు. "ఈ నిర్ణయం తీసుకున్నది మోడల్ అని చెప్పడం సమర్థనీయం కాదు. రెగ్యులేటర్‌గా మేము కానీ, కస్టమర్లు కానీ ఇటువంటి సమాధానాలను ఎప్పటికీ అంగీకరించం" అని ఆయన తేల్చి చెప్పారు. మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయంగా కాకుండా, దానికి అదనపు తోడ్పాటునిచ్చే సాధనంగా మాత్రమే ఏఐని వినియోగించుకోవాలని సూచించారు. ఏఐ అందించే సిఫార్సులను విశ్లేషించగలగడం, అవసరమైనప్పుడు జోక్యం చేసుకుని వాటిని సవరించగలగడం వంటి పటిష్టమైన మానవ పర్యవేక్షణ వ్యవస్థలో అంతర్భాగంగా ఉండాలని మల్హోత్రా నొక్కిచెప్పారు. ప్రతి బ్యాంకు బోర్డు ఆమోదించిన నిర్దిష్ట ఏఐ విధానాన్ని కలిగి ఉండాలని, థర్డ్-పార్టీల నుంచి సేవలు పొందినప్పటికీ ఫలితాలకు బ్యాంకులే జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు. కస్టమర్ సేవలను మెరుగుపరచడం, జీఎస్టీ ఫైలింగ్స్, డిజిటల్ ఫుట్‌ప్రింట్స్ వంటి డేటా ఆధారంగా రుణ సదుపాయాలను విస్తరించడం, మోసాలను గుర్తించడం వంటి అంశాల్లో ఏఐకి అపారమైన సామర్థ్యం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. అదే సమయంలో, మోడల్ పక్షపాతం, డేటా గోప్యత, సైబర్ భద్రతా ముప్పుల పట్ల బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఏఐ ద్వారా జరిగే మోసాలను అడ్డుకోవడానికి కూడా తిరిగి అదే ఏఐ సాంకేతికతను ఆయుధంగా వినియోగించుకోవాలని వ్యాఖ్యానించారు.

### రాజకీయ వైరాలు పక్కనబెట్టి ఒకే చోట.. రేవతి సూలే

### రిసెప్షన్‌లో ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీ

ఢిల్లీ : ఢిల్లీ వేదికగా దేశ రాజకీయాలలోని దిగ్గజ నేతలందరూ ఒకే వేదికపై కొలువుదీరిన ఒక అరుదైన, ఆసక్తికర ఘట్టం ఆవిష్కృతమైంది. ఎన్సీపీ (ఎస్పీ) వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంపీ సుప్రియా సూలే కుమార్తె రేవతి సూలే - సారంగ్ లఖానీల వివాహ రిసెప్షన్ వేడుక దేశ రాజధానిలోని శరద్ పవార్ నివాసంలో అత్యంత వైభవంగా జరిగింది. నిత్యం రాజకీయ ప్రత్యర్థులుగా పార్లమెంటులోనూ, పబ్లిక్ వేదికలపై సవాళ్లు విసురుకునే అగ్ర నేతలందరూ తమ వైరి వర్గాలను పక్కనబెట్టి ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ రిసెప్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీలతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ తదితర ప్రముఖులు విచ్చేసి కొత్త దంపతులను ఆశీర్వదించారు. ప్రధాని మోదీ, అమిత్ షా, శరద్ పవార్ ఒకే ఫ్రేమ్‌లో నిలిచి ఆప్యాయంగా పలకరించుకోవడం, రాహుల్-సోనియా కుటుంబ సమేతంగా పవార్ కుటుంబంతో ముచ్చటించడం నెటిజన్లు, మీడియా దృష్టిని విశేషంగా ఆకర్షించింది.

### త్వరలో రూ.10, రూ.20 ప్లాస్టిక్ నోట్లు..

## ఫీల్డ్ ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ: దేశంలో త్వరలో పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఒక్కో డినామినేషన్‌లో వంద కోట్ల చొప్పున నోట్లను ప్రయోగాత్మకంగా జారీ చేసే ప్రతిపాదనను ఆమోదించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటుకు వెల్లడించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) సెంట్రల్ బోర్డు సిఫార్సు మేరకు 'ఆర్బీఐ చట్టం-1934'లోని సెక్షన్ 25 ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. ఈ క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే భవిష్యత్తులో ఈ రెండు విలువల్లోని పాలిమర్ నోట్లను క్రమబద్ధంగా జారీ చేసే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం చెలామణిలో ఉన్న కాగితపు నోట్ల స్థానంలో వీటిని తీసుకురావడం లేదని, వాటితో పాటే ఈ కొత్త నోట్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆర్బీఐ పేర్కొంది. అందువల్ల, వీటిని ఎప్పుడు ప్రవేశపెడతారు, దీనికి ఎంత ఖర్చవుతుంది అనే విషయాలపై ఇప్పుడే కచ్చితమైన వివరాలు చెప్పలేమని తెలిపింది. అంతర్జాతీయంగా చూస్తే, కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

### సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొన్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్యంగా, అనుముల కొండల్ రెడ్డి తన లింక్డ్‌ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించుకుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు. ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఒకరోజు ముందే ఇవే తరహా ఆరోపణలు చేసిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొండల్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టెసరాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మహేశ్వరం మండలం రావిర్యాలలో సుమారు ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకు కేటాయించారని, దాని అసలు మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని క్రిశాంక్ పేర్కొన్నారు. ఆ కంపెనీకి కేవలం రూ.లక్ష మూలధనం ఉందని, పటాన్‌చెరులోని ఒక చిన్న నివాసం నుంచి కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. కాగా, క్రిశాంక్ చేసిన ఆరోపణలను మంత్రి డి.శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.

### తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి..

## 73 లక్షల ఓట్లు పోయినట్టే

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేపిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. ఈ భారీ సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రాథమికంగా లెక్క తేల్చారు. సేకరించిన సమాచారంలో ఇప్పటి వరకు దాదాపు 2.64 కోట్ల ఫారాలను డిజిటలైజేషన్ పూర్తి చేయగా, నమోదు ప్రక్రియ 78.30 శాతానికి చేరింది. అయితే ఈ నమోదు సరళిని గమనిస్తే రాబోయే రోజుల్లో రాష్ట్ర ఓటర్ల జాబితా స్వరూపమే మారిపోనుందని స్పష్టమవుతోంది. మరోవైపు, క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులకు సవాలుగా మారిన అనేక అంశాలు వెలుగుచూశాయి. మొత్తం 73.39 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలను (21.70 శాతం) వివిధ కారణాల వల్ల సేకరించలేకపోయినట్లు అధికారులు 'అన్‌కలెక్టబుల్'గా వర్గీకరించారు. ఇందులో అత్యధికంగా 45.18 లక్షల మంది ఓటర్లు తమ నివాస ప్రాంతాల నుంచి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు గుర్తించగా, 9.22 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు నమోదైంది. మరో 11.25 లక్షల మంది అసలు జాడ తేలక అడ్రస్ దొరకని స్థితిలో ఉండగా, 6.70 లక్షల మందికిపైగా ఇప్పటికే వేర్వేరు ప్రాంతాల్లో ఓటర్లుగా నమోదై ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఈ భారీ వ్యత్యాసాలు, వలసల గణాంకాల నేపథ్యంలో తుది ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ఊహించని పెద్ద మార్పులు చోటుచేసుకోనున్నాయి.

### తిరుమలలో భారీ రద్దీ.. శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటలు

తిరుపతి: శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో తిరుగిరులు భక్తజనసందోహంతో కిటకిటలాడుతున్నాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ భక్తులతో నిండిపోగా, వేలాది మంది భక్తులు వెలుపల క్యూలైన్లలో వేచి ఉన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న విపరీతమైన రద్దీ దృష్ట్యా, ఎలాంటి దర్శన టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం లభించడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు వెల్లడించారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం టీటీడీ యంత్రాంగం నిరంతరాయంగా పాలు, తాగునీరు మరియు అన్నప్రసాదాలను పంపిణీ చేస్తోంది. నిన్న (ఆగస్టు 10న) ఒక్కరోజే 81,064 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారిలో 33,136 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఇక భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 5.36 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ అధికంగా ఉన్నందున, దర్శన ప్రక్రియ సజావుగా సాగేందుకు భక్తులందరూ యంత్రాంగానికి సహకరించాలని, ఆలయ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు.

### ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే లక్ష్యం

హైదరాబాద్: భవనాలు నిర్మించడం ఎవరికైనా సులభమే కావచ్చు.. కానీ పేద పిల్లల కలలకు బలమైన పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి నిజమైన సంకల్పం ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయంటూ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కులం, మతం, ప్రాంతం, పేదరికం అనే అసమానతలను చెరిపేస్తూ... ప్రతీ చిన్నారికీ కార్పొరేట్‌తో సమానమైన ప్రపంచ స్థాయి విద్యను అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్న ఈ సమీకృత గురుకులాలు సాధారణ పాఠశాలలు మాత్రమే కావని... పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలని సీఎం అన్నారు. పేద పిల్లల ఉన్నత కలలకు శాశ్వత చిరునామాగా నిలుస్తూ, దేశానికే 'తెలంగాణ మోడల్' విద్యారంగానికి ప్రతీకగా నిలిచేలా ఈ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# 2025-26 రెండో త్రైమాసికంలో 10.7శాతం వృద్ధిరేటు నమోదు

మొదటి పేజి తరువాయి

ఏపీ, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. అయితే, ఈ సానుకూల వాతావరణంలోనూ ఎల్ నినో రూపంలో పొంచివున్న ముప్పును ముందుగానే పసిగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దానిని అధిగమించి రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు పథంలో నడిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రణాళికా విభాగం అధికారులు సమర్పించిన జూలై నెల ఆర్థిక నివేదికపై ఆయన సమీక్ష నిర్వహించారు.

అన్ని రంగాల్లోనూ అద్భుత ప్రగతి

ప్రణాళికా విభాగం నివేదిక ప్రకారం, రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధి రేటు 2023-24లో 6.5 శాతం ఉండగా, 2025-26 నాటికి 9.9 శాతానికి పెరిగింది. ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో గణనీయమైన వృద్ధి నమోదైంది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవా రంగం 9.9 శాతం చొప్పున వృద్ధి సాధించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలిచాయి. పశుసంవర్ధక శాఖలో మాంసం, గుడ్ల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఐటీ, రవాణా, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకున్నాయి. టెక్నాలజీ వినియోగంతో జీఎస్టీ వసూళ్లు 21 శాతం పెరిగి రూ.13,282



కోట్లకు చేరగా, రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ.2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టులు, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ పెట్టుబడులు గ్రౌండింగ్‌లో మంచి వృద్ధిని కనబరిచాయి.

ఎల్ నినో సవాల్.. సీఎం దిశానిర్దేశం

ఈ ఆర్థిక ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, ఎల్ నినో ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో లోటు వర్షపాతం ఉంది. కృష్ణా నదిలో ప్రవాహాలు లేక శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు నిండలేదు. గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించి ఆదుకున్నాం. భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయి. ఈ పరిస్థితుల్లో జీఎస్‌డీపీ పడిపోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి" అని ఆయన సూచించారు. ప్రజలపై ఎలాంటి ధరల భారం పడకుండా చూసేందుకు తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. "సామాన్యుడిపై భారం పడకూడదు. నీటి లభ్యత, ఉత్పత్తులకు విలువ జోడింపు వంటి అంశాలపై తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలి. వాణిజ్య పన్నుల శాఖ మాదిరిగా అన్ని శాఖల్లో టెక్నాలజీని వాడి లక్ష్యాలు సాధించాలి" అని స్పష్టం చేశారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా నివేదికలు సిద్ధం చేస్తే లక్ష్య సాధన సులభమవుతుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపై ప్రభావం పడకుండా చూడాలని, మొత్తంగా రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు దిశగా నడిపించేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ప్రణాళికా విభాగం ఈడీ వీఆర్ అలపర్తి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.

### మయన్మార్‌లో చిక్కుకున్న

### ఏపీ యువతను ఆదుకుంటాం: మంత్రి లోకేశ్

అమరావతి: ఉద్యోగాల పేరుతో మోసపోయి మయన్మార్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ యువతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. బ్యాంకాక్‌లో ఉద్యోగాలంటూ నమ్మించి కొందరిని మయన్మార్‌కు తరలించిన నేపథ్యంలో బాధితులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఏపీ భవన్ అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మిన పలువురు నిరుద్యోగ యువకులు మయన్మార్‌లో చిక్కుకుపోయారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి లోకేశ్, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ యువతకు కీలక సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్లు పన్నే ఉచ్చులో పడొద్దని, ఉద్యోగాల విషయంలో పూర్తిస్థాయిలో ఆరా తీయకుండా ఎవరినీ నమ్మవద్దని హితవు పలికారు. ఇలాంటి మోసాలపై యువత చైతన్యవంతులై అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### చరిత్ర మన్మోహన్ సింగ్‌ను గౌరవంగా

## గుర్తుంచుకుంటుంది

## బొగ్గు కుంభకోణం కేసు

## క్లీన్ చిట్‌పై సోనియా గాంధీ

ఢిల్లీ: బొగ్గు బ్లాకుల కేటాయింపు కేసులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇవ్వడం చారిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పేర్కొన్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికకు ఆమె రాసిన ప్రత్యేక వ్యాసంలో... సుప్రీంకోర్టు తీర్పుతో మన్మోహన్ సింగ్‌పై ఇన్నాళ్లూ జరిగిన రాజకీయ కక్షసాధింపులకు, దుష్ప్రచారాలకు తెరపడిందని స్పష్టం చేశారు. "నాడు (2014 జనవరిలో) మన్మోహన్ సింగ్ చెప్పినట్లుగానే చరిత్ర ఆయన పట్ల చాలా దయతో, గౌరవంగా ప్రవర్తిస్తుంది" అని ఆమె గుర్తుచేశారు. సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ నివేదికను ఆమోదిస్తూ, విచారణ పరిధి దాటి వ్యాఖ్యలు చేసిన విచారణ కోర్టు తీరును సుప్రీంకోర్టు తప్పుపట్టడాన్ని సోనియా గాంధీ స్వాగతించారు. మన్మోహన్ సింగ్ సమగ్రతను, మచ్చలేని రాజకీయాన్ని దెబ్బతీసేందుకు అప్పట్లో రాజకీయ ప్రత్యర్థులు, కొందరు అధికారులు మరియు మీడియా ప్రణాళికాబద్ధంగా కుట్ర పన్నారని ఆరోపించారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వంపై మండిపడుతూ... సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. యూపీఏ హయాంలో సాధించిన ఆర్థిక పురోగతి, ఉపాధి హామీ, విద్యా హక్కు, ఆహార భద్రత చట్టాల ప్రాధాన్యతను వివరిస్తూ.. మన్మోహన్ సింగ్ ప్రశాంతంగా ఉన్నప్పటికీ దేశానికి అత్యంత కీలకమైన సేవలు అందించిన ప్రధానిగా నిలిచిపోతారని కొనియాడారు.

### దళారుల వ్యవస్థను నిర్మూలించి,

### కళాకారులకు అండగా నిలవడమే లక్ష్యం

అమరావతి: రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళాకారులకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి అవసరమైన నాణ్యమైన కలపను ఎటువంటి లాభాపేక్ష లేకుండా, అసలు ధరకే అందించాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 'క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల' ఏర్పాటుపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. కలప సేకరణ, రవాణా, నిల్వకు అయ్యే వాస్తవ వ్యయాన్ని మాత్రమే వసూలు చేస్తూ చేతివృత్తుల వారికి ముడిసరుకును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ముడిసరుకు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కళాకారులకు ఈ వుడ్ బ్యాంకులు ఒక భరోసాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రక్రియలో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా కళాకారుల ఉత్పత్తి వ్యయం తగ్గి, వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కొండపల్లి, ఏటికొప్పాక, సెట్టిగుంట, మాధవమాల, ఉదయగిరి, బొబ్బిలి వంటి ఆరు ప్రధాన కేంద్రాల్లో ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ఏర్పాటు చేయనున్నారు. కొండపల్లి బొమ్మలకు అవసరమైన తెల్లపొనికి, ఏటికొప్పాక హస్తకళలకు వినియోగించే అంకుడు, బొబ్బిలి వీణల తయారీకి వాడే పనస, రోజ్‌వుడ్ వంటి కలపను ఈ బ్యాంకుల ద్వారా సరఫరా చేస్తారు. అలాగే, రాజమండ్రి సెంట్రల్ వుడ్ బ్యాంకులో వెదురు, టేకు వంటివి అందుబాటులో ఉంటాయి. అరుదైన కలప జాతుల లభ్యతను మ్యాపింగ్ చేసి, వాటిని అటవీ నర్సరీలలో సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని పవన్ అధికారులను ఆదేశించారు.

### ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

### ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం: మోదీ

ఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా.. హర్ మన్ తిరంగా' అంటూ దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్‌ను షేర్ చేసుకున్న ప్రధాని.. ఆగస్టు 15ను గర్వంగా జరుపుకోవాలని సూచించారు. 'వికసిత్ భారత్' నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఇంటా హర్ ఘర్ తిరంగాను ఓ వేడుకగా మార్చుకుందాం" అని పేర్కొన్నారు. ఇటీవల 'ఎక్స్' వేదికగానూ మోదీ 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రజలను కోరారు. త్రివర్ణ పతాకం దేశ గర్వానికి ప్రతీక అని తెలిపారు. దేశం కోసం అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అది అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని 'వందేమాతరం' 150వ వార్షికోత్సవానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. దేశభక్తి, త్రివర్ణం పతాకంపై గర్వం, మాతృభూమిపై ప్రేమను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' ద్వారా జాతీయ పతాకంతో ప్రజలకు మరింత వ్యక్తిగత అనుబంధం ఏర్పడేలా ప్రోత్సహిస్తున్నారు.

## డీఎస్సీ వ్యవహారంపై

## సీబీఐ విచారణ జరగాల్సిందే..

### నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి: రోజా

అమరావతి: కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలో భారీగా అక్రమాలు, అవకతవకలు జరిగాయని, ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా డిమాండ్ చేశారు. నిరుద్యోగులను నట్టేట ముంచిన డీఎస్సీ ప్రక్రియపై సీబీఐ చేత తటస్థ విచారణ జరిపించాలని కోరుతూ నగరి నియోజకవర్గం పుత్తూరు పట్టణంలో ఆమె ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మొట్టమొదటి ఉద్యోగ నోటిఫికేషన్‌లోనే పేపర్ లీకేజీలు, అవినీతి అక్రమాలు రాజ్యమేలాయని రోజా తీవ్రస్థాయిలో ఆరోపించారు. ప్రశ్నాపత్రాన్ని తయారు చేసిన నవీన్ అనే వ్యక్తికే మొదటి ర్యాంక్ రావడమే పేపర్ లీక్ అయిందనడానికి సజీవ సాక్ష్యమని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీ నిజం కాకపోతే మొదటి ర్యాంకర్ నవీన్‌కు ఉద్యోగం ఇవ్వకుండా, రెండో ర్యాంక్ నుంచి ఎందుకు నియామకాలు చేపట్టారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మరోవైపు స్పోర్ట్స్ కోటా పేరుతో దొంగ జీవోలను తెచ్చి, పోస్టులను విచ్చలవిడిగా అమ్ముకుని రూ. కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకోవడం ఆపి, వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు నిరుద్యోగ భృతిని విడుదల చేయాలని ఆర్కే రోజా డిమాండ్ చేశారు.

### కేబీఆర్ పార్కు చుట్టూ వన్‌వే.. 18 నుంచి అమల్లోకి..

హైదరాబాద్: నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ ఈనెల 18 నుంచి వన్ వే అమలు చేయనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. పార్కు చుట్టూ అండర్‌పాస్‌ల నిర్మాణం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వన్ వే కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు సీపీ సజ్జనర్ వెల్లడించారు. "కేబీఆర్ పార్కు చుట్టూ అవసరమైన ప్రదేశాల్లో సరైన లేన్ మార్కింగ్‌లు, లేన్ ఛేంజర్లు ఏర్పాట్లు చేశాం. కీలకమైన కూడళ్లలో దిశానిర్దేశం చేసేందుకు ట్రాఫిక్ సైన్ బోర్డులు ఉంచాం. వాహనదారులకు మార్గనిర్దేశం, సహాయం అందించడానికి ముఖ్యమైన ప్రదేశాల్లో 24ఐ7 ట్రాఫిక్ సిబ్బందిని నియమించాం. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని సులభంగా ప్లాన్ చేసుకునేందుకు గూగుల్ మ్యాప్స్/నావిగేషన్ రూట్లలో అవసరమైన మార్పుల ప్రక్రియ చేశాం. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్/సీసీటీవీ నెట్‌వర్క్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ట్రాఫిక్ రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి డ్రోన్ల ద్వారా రియల్-టైమ్ పర్యవేక్షణ ఉంటుంది. వన్‌వే అమలు ప్రారంభంలో ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించి దానికి అనుగుణంగా అవసరమైన సర్దుబాట్లు చేస్తాం. వన్ వే ట్రాఫిక్ విధానాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలి" అని సీపీ సూచించారు.

### చంద్రుడిపై శాశ్వత స్థావరం..

### భారత్‌ను భాగస్వామిగా ఆహ్వానించిన నాసా

ఢిల్లీ: చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలన్న అమెరికా ప్రణాళికలో భారత్ భాగస్వామి అయ్యే అవకాశం ఉంది. నాసా ప్రతిపాదించిన 'మూన్ బేస్' కార్యక్రమంలో చేరాలని ఇస్రోను అమెరికా ఆహ్వానించింది. బెంగళూరులో ఆగస్టు 5, 6 తేదీల్లో జరిగిన భారత్-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఈ ఆహ్వానం అందింది.

చంద్రుడిపై శాశ్వత స్థావరం

చంద్రుడి దక్షిణ ధ్రువం సమీపంలో మానవులు నివసించే తొలి శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయాలన్నది నాసా ప్రణాళిక. వ్యోమగాములు అక్కడ నివసించడంతో పాటు పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మానవ సహిత, మానవ రహిత మిషన్ల ద్వారా అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా ఏర్పాటు చేయనున్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికే నాసా ప్రాధాన్యం ఇస్తోంది. అక్కడ శాశ్వతంగా నీడలో ఉండే కొన్ని ప్రాంతాల్లో మంచు రూపంలో నీరు ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ నీటిని తాగడానికి, ఆక్సిజన్, రాకెట్ ఇంధనంగా మార్చుకునే అవకాశం ఉంది. భవిష్యత్తులో అంగారకుడిపై మానవ యాత్రలకు చంద్రుడిని కీలక కేంద్రంగా ఉపయోగించుకోవాలన్నది నాసా లక్ష్యం.

భారత్ అనుభవానికి గుర్తింపు

చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 ఆగస్టులో చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అక్కడ దిగాయి. ల్యాండింగ్ ప్రాంతానికి 'శివశక్తి పాయింట్'గా పేరు పెట్టారు. నాసా ఇప్పుడు అదే ప్రాంతంలో స్థావరం ఏర్పాటుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇస్రో అనుభవం కీలకంగా మారనుంది.

ఆర్టెమిస్ ఒప్పందంతో ముందుకు

మూన్ బేస్ సహకారం ఆర్టెమిస్ అకార్డ్స్ కింద భారత్-అమెరికా భాగస్వామ్యానికి కొనసాగింపుగా ఉండనుంది. శాంతియుత, పారదర్శక, సుస్థిర అంతరిక్ష అన్వేషణకు ఈ ఒప్పందం మార్గదర్శకంగా ఉంటుంది. 2023 జూన్ 21న భారత్ ఆర్టెమిస్ అకార్డ్స్‌పై సంతకం చేసింది.

బెంగళూరు సమావేశంలో అంతరిక్ష పరిశోధనల నుంచి లభించే శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడంపైనా చర్చలు ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

నిసార్ నుంచి చంద్రుడి వరకు

భారత్, అమెరికా ఇప్పటికే నిసార్ ఉపగ్రహం ద్వారా భారీ అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నాయి. భవిష్యత్‌లో శాస్త్రీయ పరిశోధనలు, మానవ అంతరిక్ష ప్రయాణ సాంకేతికతపై కలిసి పనిచేయాలని తాజా సమావేశంలో నిర్ణయించారు. భారత్ గగన్‌యాన్ కార్యక్రమంతో మానవ అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతోంది. అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, భవిష్యత్తులో చంద్రుడిపై మానవ కార్యకలాపాల వంటి లక్ష్యాలను 'స్పేస్ విజన్ 2047'లో భారత్ నిర్దేశించుకుంది. ఈ నేపథ్యంలో నాసా ఆహ్వానం ఇస్రోకు కీలక అవకాశంగా మారనుంది.

### యుద్ధ నేరాల కేసులో

### సిరియా మాజీ అధ్యక్షుడు అసద్‌కు మరణశిక్ష

ఢిల్లీ: సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు మరణశిక్ష విధించారు. 14 ఏళ్ల సిరియా అంతర్యుద్ధం సమయంలో జరిగిన యుద్ధ నేరాలు, మానవ హక్కుల హననానికి సంబంధించిన కేసులో ఆయన్ను దోషిగా తేల్చిన కోర్టు కఠిన శిక్ష విధించింది. అసద్ ప్రస్తుతం దేశంలో లేకపోవడం గమనార్హం. అసద్ తమ్ముడు మహెర్ అల్ అసద్‌కు కూడా ఇదే కేసులో మరణశిక్ష పడింది. సిరియా సైన్యంలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన.. మాజీ పాలకుడి పాలనలో సైనిక వ్యవహారాల్లో ముఖ్య పాత్ర పోషించారు. అసద్‌కు మరో దగ్గరి బంధువు అతీఫ్ నజీబ్‌కు కూడా మరణశిక్ష విధించారు. 2011లో దక్షిణ సిరియాలోని దారా ప్రావిన్స్‌లో రాజకీయ భద్రతా విభాగానికి ఆయన అధిపతిగా ఉన్నారు. ఆ సమయంలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలను అణచివేయడంలో కీలక పాత్ర పోషించినట్లు కోర్టు పేర్కొంది. 15 ఏళ్లలోపు చిన్నారులను ఉద్దేశపూర్వకంగా హతమార్చడం, హింసకు పాల్పడి మరణాలకు కారణం కావడం వంటి నేరాలకు నజీబ్ పాల్పడ్డారని కోర్టు నిర్ధారించింది. సిరియాలో కొత్తగా ఏర్పడిన తాత్కాలిక పాలకుల హయాంలో మాజీ ప్రభుత్వ నేతలపై జరుగుతున్న విచారణల్లో ఇది కీలక పరిణామంగా నిలిచింది. గత ప్రభుత్వంలో పనిచేసిన పలువురిపై ప్రస్తుతం కేసులు నడుస్తున్నాయి. ఇస్లామిస్ట్ నేతృత్వంలోని బలగాలు డమాస్కస్ వైపు దూసుకెళ్లడంతో 2024 డిసెంబరులో అసద్ కుటుంబంతో కలిసి సిరియా నుంచి పారిపోయారు. అనంతరం మాస్కోలో ఆశ్రయం పొందారు. మరోవైపు నజీబ్‌ను అరెస్టు చేసి విచారణకు హాజరుపరిచారు. మాజీ ప్రభుత్వంలో విచారణ ఎదుర్కొంటున్న అత్యున్నత స్థాయి అధికారుల్లో ఆయన ఒకరు.

### నేతాజీ అస్థికల తరలింపు.. కుమార్తె పిటిషన్‌పై

## కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ భౌతిక అవశేషాలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకువచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఆయన కుమార్తె అనితా బోస్ పఫ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వానికి, విదేశాంగ, హోం మంత్రిత్వ శాఖలకు నేడు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. నేతాజీ కుమార్తె తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తదుపరి విచారణను సెప్టెంబర్ 28వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది. దశాబ్దాలుగా జపాన్ రాజధాని టోక్యోలోని రెంకోజీ ఆలయంలో భద్రపరిచిన నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని పిటిషన్‌లో కోరారు. నేతాజీ కుమార్తెగా, చట్టబద్ధమైన వారసురాలిగా తనకు ఈ అంశాన్ని కోర్టు ముందు ప్రస్తావించే హక్కు ఉందని అనితా బోస్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితం ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో నేతాజీ సోదరుడి మనవడు ఆశిష్ రే దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించడానికి నిరాకరించింది. ఆ సమయంలో పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతి కోరిన న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, నేతాజీ కుమార్తె నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తారని తెలిపారు. ఆనాటి విచారణలో నేతాజీకి ఏకైక చట్టబద్ధమైన వారసురాలు అనితా బోస్ అని, ఆమె కూడా అస్థికలను వెనక్కి తీసుకురావాలనే కోరుకుంటున్నారని సింఘ్వీ వాదించారు. అయితే, "వారసురాలు పిటిషనర్‌గా లేరు. వారే స్వయంగా మా ముందుకు రావాలి. తెర వెనుక ఉండి పోరాటం చేయలేరు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. నేతాజీ కుటుంబ సభ్యుల భావోద్వేగాలను గౌరవిస్తామని, అయితే చట్టపరమైన ప్రక్రియను సంబంధిత వారసులే ప్రారంభించాలని అప్పుడు సూచించింది. కోర్టు సూచనల మేరకే తాజాగా అనితా బోస్ పిటిషన్ దాఖలు చేయడంతో ధర్మాసనం విచారణకు స్వీకరించి కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. తన తండ్రికి దేశంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు వీలుగా అస్థికలను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆమె తన పిటిషన్‌లో ఆరోపించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## మధిరలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

## ముఖం, చేతులపై రక్తపు మరకలు.. మృతిపై అనుమానాలు

ఖమ్మం నుంచి క్లూస్ టీమ్ రాక.. ఆధారాల సేకరణ



మధిర ఆగస్టు 11 : లోకల్ గైడ్:మధిర--వైరా ప్రధాన రహదారిపై పీవీఆర్ కళ్యాణ మండపం సమీపంలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. రహదారి పక్కన మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులకు మృతుడి ముఖం, చేతులపై రక్తపు మరకలు కనిపించడంతో ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ప్రమాదమా? లేక మరేదైనా కారణంతో మృతి సంభవించిందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెలికితీసేందుకు ఖమ్మం నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించిన పోలీసులు, సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించారు. రూరల్ సీఐ మధు, టౌన్ సీఐ రమేష్, ఎస్ఐ నవిత సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడి ఆచూకీ, గుర్తింపుపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మృతుడి గుర్తింపు, మృతికి గల అసలు కారణం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్బంగా ,



మున్సిపాలిటీలో, 3 వ వార్డ్, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు నివాసం లో మున్సిపల్ చైర్మన్ రోహన బేగం కమల్ పాషా, చైర్మన్ దోమ ఆనంద్,మున్సిపల్ , గాదె చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి పుట్టినరోజు కేక్ కట్ చేసిన.... రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి ,, ఆగస్టు 11: లోకల్ గైడ్:మున్సిపాలిటీలో,3 వ వార్డ్ , కొత్త రామాలయం గుడి రోడ్ వద్ద గల లక్ష లీటర్ల వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన..... రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ 3 వ వార్డ్ లక్ష లీటర్ల వాటర్ ట్యాంక్ నుండి సత్తుపల్లి మున్సిపాలిటీలో 2,3,4 15,16 వార్డుల ప్రజలకు నీరు అందుతుంది అని తెలియజేసిన..... డాక్టర్ మట్టా దయానంద్ . .అనంతరం రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు తో కలిసి మొక్కలు నాటిన... డాక్టర్ మట్టా దయానంద్ అంగరంగ వైభవం గా, పలు సేవా కార్యక్రమాలతో సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతి గ్రామం లో పండుగుల సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు కార్యక్రమాలు.

## ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

ప్రతి మండలంలో 4 రోజులు ఉచిత వైద్య శిబిరాలు .

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ నకిరేకల్, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో పాటు, ఆపరేషన్ అనంతరం ఉచిత కంటి అద్దాలను కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలో నాలుగు రోజుల పాటు ఇలాంటి ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గత ఏడాది సుమారు 1,000 మందికి కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన కంటి చూపును అందించడమే లక్ష్యంగా ఈ సేవలను మరింత విస్తరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలందరూ ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు , పుష్పగిరి ఆసుపత్రి డాక్టర్ రాజేష్ వారి బృందం, మండల పార్టీ అధ్యక్షులు గాదగోని కొండయ్య , టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న , ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త బాల కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సంతాపం...

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ .



లోకల్ గైడ్ న్యూస్ 11 కొందుర్గ్.. జిల్లేడ --చౌదరిగూడెం మండలంలోని గాలిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త క్యాత్రమోని బాలకృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేస్తూ ఈ విషయం తెలుసుకున్న ఆయన స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాల కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ. చంద్రయ్య, కే. నర్సింలు, కే. వెంకటేష్, డి. చంద్రయ్య, కే. జంగయ్య, కే. అచ్చన్న, కే. రామచంద్రయ్య, కే. వెంకటేష్, కే. మల్లేష్, ఈసారి చిన్న కిష్టయ్య, కే. భీమయ్య తదితరులు పాల్గొని బాలకృష్ణయ్య మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

## విద్యుత్ అంతరాయాలకు చెట్ల కొమ్మలు తొలగింపు

## మణికొండలో ప్రజా బాట కార్యక్రమం



గండిపేట, ఆగస్టు 11 (లోకల్ గైడ్), తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాబాట" కార్యక్రమంలో భాగంగా, 127--మణికొండ డివిజన్‌లోని తానిషా ( హెచ్ యు డి ఏ) కాలనీలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ అధికారులు చేపట్టారు. ఇబ్రహీం బాగ్ విద్యుత్ శాఖ డి ఈ రమేష్ చంద్ర, ఏడిఈ సైదులు, ఏఈ సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం ద్వారా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలు అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపడమే ప్రజాబాట కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తానిషా కాలనీ వాసులు విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వల్ల విద్యుత్ అంతరాయాలు తగ్గడంతో పాటు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని వారు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి కోఆర్డినేటర్ నుమాన్, తానిషా కాలనీ సొసైటీ అధ్యక్షులు సీతారామదాస్ కార్యవర్గ సభ్యులు,ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్పీ కెనాల్ పక్కన శివాలయంలో

## ప్రత్యేక పూజలు -- సుడా చైర్మన్ దంపతులకు ఘన సన్మానం





ఖమ్మం ఆగస్టు,11: లోకల్ గైడ్:ఖమ్మం: ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ కెనాల్ పక్కన ప్రసిద్ధి చెందిన శివాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ దంపతులు సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, శ్రీమతి ఇందుమతి దంపతులను ఘనంగా సన్మానించారు.అనంతరం వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారి సతీమణి శ్రీమతి మాలోత్ లలిత గారిని కూడా ఘనంగా సన్మానించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి దొబ్బల సౌజన్య, జిల్లా మహిళా నాయకురాలు దామ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ దళిత క్రిస్టియన్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. నల్లగొండ పట్టణంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో యునైటెడ్ దళిత క్రిస్టియన్స్ ఫెడరేషన్.నూతన కార్యవర్గాన్ని ప్రకటించనైనది.గౌరవ సలహాదారు. ప్రొఫెసర్ వి. నతనియెలు .చీఫ్ అడ్వైసర్.తలకొప్పుల క్రిస్టాపర్ .యూ డి సి ఎఫ్ ప్రెసిడెంట్ డి ఎల్ సామ్సంను , వైయస్ ప్రెసిడెంట్ జేపీ సాల్మన్ రాజు, జనరల్ సెక్రటరీ పి. డేవిడ్ రాజు. ట్రెజరర్ ఆదిమల్ల ప్రభుదాసు , ఆర్గనైజింగ్ సెక్రటరీ డి ఎబినేజర్ .జాయింట్ సెక్రటరీ.దుబ్బాసి ప్రేమ్ కుమారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్1.బొంగరాల సమదానం2. మద్దెల చంద్ర పాలు.3. అజర్య నాయక్ .4. వేముల హానోకు ,5. లంకా ఎలీషా.6. దుబ్బ డేవిడ్ .అలహాదారులు.పి జేమ్స్ , పసల శౌరయ్య, జీవన్ ఫాదర్ ఎన్నికైనారు. వీరితో పాటు ప్రతి నియోజకవర్గానికి ఒక్కొకరిని ఎగ్జిక్యూటివ్స్ రెప్రజెంటేటివ్స్ మరియు 40 మంది (ఎంప్లాయిస్ ఒ రిటైర్డ్, సంగపెద్దలు) ల తో జంబో కమిటీ నీ కూడా ప్రకటించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి పాస్టర్లు సంఘ పెద్దలు క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎట్టి సమావేశాన్ని విజయవంతం చేశారు. యు డి సి ఎఫ్ వేదిక ద్వారా కార్యవర్గ సభ్యులు పాస్టర్లు సంఘ పెద్దలు మరియు వక్తలు ముక్తకంఠంతో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మరియు దళిత క్రైస్తవుల మీద దేశవ్యాప్తంగా జరుగుతున్న అక్రమ దాడులను అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జే డి పాల్, ప్రభాకర్ పాస్టర్, లవకుమార్ పాస్టర్, యేసు రత్నం, జాన్ రాజు, కత్తుల లాజరస్, చింత సైదులు పాలు, బెంజిమెను, జాషువా, యెహోవా దాసు , రామకృష్ణ, దేవదాసు, సుందర్, రామ్మోహన్, ప్రశాంత్, వెంకట్ రత్నం, సన్నీ, లాజర్, లింగయ్య, డేవిడ్ పాల్ , సంజీవయ్య, మేడి లక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాందాస్ నాయక్

## అభివృద్ధి బాటకు ఆకర్షణ.. బీఆర్ఎస్‌కు గుడ్‌బై!

మేకలతండా నుంచి కాంగ్రెస్‌లోకి భూక్యా సాములు, భూక్యా సురేష్

ఎమ్మెల్యే నాయకత్వం, నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై హస్తం గూటికి చేరిక



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 11: కారేపల్లి మండలం మేకలతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భూక్యా సాములు, భూక్యా సురేష్ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని వారు హస్తం గూటికి చేరారు.వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారానికి ఇస్తున్న ప్రాధాన్యత తమను ఆకర్షించిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్న తీరు పట్ల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాందాస్ నాయక్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుండటంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బానోత్ రామూర్తి నాయక్, మేకలతండా నాయకులు భూక్యా కబీర్, భూక్యా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మనవరాలి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ



అక్బర్ పేట భూంపల్లి,ఆగస్ట్ 11(లోకల్ గైడ్): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ బక్కి వెంకటయ్య గారి మనవరాలు శ్రేహన్వి జన్మదినోత్సవం సందర్భంగా భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులందరికీ తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేశారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. "చదువే మన జీవితానికి ఆయుధం. లక్ష్యాన్ని ఉన్నతంగా పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలిచి సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు.విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు చైర్మన్ వెంకటయ్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నారెడ్డి, ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం, మండల విద్యాధికారి దోమకొండ అంజ గౌడ్, హెడ్‌మాస్టర్ రాజేందర్, చిట్టాపూర్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ బాలకిషన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్యకు నూతన జాతీయ నాయకత్వం

దేశవ్యాప్తంగా 'మిషన్--2030'కు శ్రీకారం. ఏ ఐ బి ఎఫ్ పేరుతో మోసాలపై హెచ్చరిక

ద్రోణం రాజు రవికుమార్ తదితరులపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణకు డిమాండ్




కుత్బుల్లాపూర్ ఆగస్టు 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య ( ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్. ఏ ఐ బి ఎఫ్ నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో 2026 మే 23న జరిగిన జాతీయ కార్యవర్గ మండలి సమావేశంలో ఎన్నికలు నిర్వహించగా, విశాఖపట్నం జిల్లా సొసైటీల రిజిస్ట్రార్ వాటిని అధికారికంగా ఆమోదించినట్లు సమాఖ్య జాతీయ మీడియా విభాగం తెలిపింది.1984లో విశాఖపట్నంలో నమోదైన ఏ ఐ బి ఎఫ్ ప్రస్తుతం 29 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లో సభ్యత్వ సంస్థలను కలిగి ఉందని పేర్కొంది. ప్రతి మూడేళ్లకోసారి ప్రజాస్వామ్య పద్ధతిలో జాతీయ నాయకత్వాన్ని ఎన్నుకుంటూ, బ్రాహ్మణ సమాజ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించింది.2026--2029 నూతన జాతీయ నాయకత్వంనూతన జాతీయ కార్యవర్గంలో జాతీయ అధ్యక్షుడిగా పండిత్ ప్రదీప్ జ్యోతి (కేరళ), జనరల్ సెక్రటరీగా పండిత్ శ్రీయశ్ పాల్ తివారీ (చండీగఢ్), మహిళా విభాగం అధ్యక్షురాలిగా శ ఎన్. మాలిని (కర్ణాటక), యువజన విభాగం అధ్యక్షుడిగా నవీన్ కరణం (ఆంధ్రప్రదేశ్), కోశాధికారిగా పండిత్ కొండపల్లి కేశవరావు (తెలంగాణ) ఎన్నికైనట్లు ఏ ఐ బి ఎఫ్ తెలిపింది.వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, కార్యదర్శులు, సలహాదారులను కూడా జాతీయ కార్యవర్గంలోకి ఎన్నుకున్నట్లు పేర్కొంది.మహిళా సాధికారతకు మిషన్--2030రాబోయే దశాబ్దంలో సమాజ పురోగతితో పాటు నాయకత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా మిషన్--2030ను ప్రారంభిస్తున్నట్లు నూతన నాయకత్వం ప్రకటించింది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని బ్రాహ్మణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపింది. ఐటీ, ఫుడ్ ఇండస్ట్రీస్, కాస్మొటిక్స్, టూరిజం తదితర రంగాల్లో శిక్షణ, రుణ సదుపాయాలు, మార్కెట్ అవకాశాలు, మార్గదర్శకత్వం అందించడమే కార్యక్రమం లక్ష్యమని పేర్కొంది.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ మహిళా, సూక్ష్మ వ్యాపార ప్రోత్సాహక పథకాలపై అవగాహన కల్పించి, అర్హులైన మహిళలకు వాటి ప్రయోజనాలు అందేలా సహకరిస్తామని ౘా×దీఖీ ఏ ఐ బి ఎఫ్ తెలిపింది.1,000 మంది యువతకు మార్గదర్శకత్వంయువజన సాధికారత మిషన్--2030లో భాగంగా దేశవ్యాప్తంగా 1,000 మంది ప్రతిభావంతులైన బ్రాహ్మణ యువతీ యువకులను గుర్తించి వారికి ప్రత్యేక మెంటార్‌షిప్ అందించనున్నట్లు ప్రకటించింది. ఐ ఏ ఎస్, ఐ పి ఎస్, ఐ ఎఫ్ ఎస్, ఐ ఆర్ ఎస్ వంటి సివిల్ సర్వీసులతో పాటు న్యాయ, రక్షణ, వైద్య, ఇంజినీరింగ్, శాస్త్ర సాంకేతిక, విద్యా రంగాల్లో యువత రాణించేలా శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నట్లు వెల్లడించింది. దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విస్తరణకు మద్దతుఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందుతున్న ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు, ప్రభుత్వ మద్దతును మరింత విస్తరించాలని ౘా×దీఖీ ఏ ఐ బి ఎఫ్ డిమాండ్ చేసింది. ఆర్థికంగా బలహీన కుటుంబాలకు విద్య, ఉపాధి తదితర రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరింది. ఏ ఐ బి ఎఫ్ పేరుతో మోసాలపై సమాఖ్య హెచ్చరికఇదే సమయంలో ఏ ఐ బి ఎఫ్ రును దుర్వినియోగం చేస్తూ కొందరు వ్యక్తులు తాము సమాఖ్యలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నట్లు ప్రచారం చేసుకుంటూ, పదవులు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు సమాఖ్య తెలిపింది.ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించిన . ఏ ఐ బి ఎఫ్. బ్రాహ్మణ సమాజంతో పాటు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంస్థ పేరుతో ఎవరైనా డబ్బులు కోరితే వారి పదవి, గుర్తింపు, అధికారిక అనుమతిని ముందుగా నిర్ధారించుకోవాలని కోరింది. అనధికారిక ఆర్థిక లావాదేవీలకు ౘా×దీఖీ ఎలాంటి బాధ్యత వహించదని స్పష్టం చేసింది.ద్రోణం రాజు రవికుమార్ తదితరుల పేర్లపై ఆరోపణలుఏఐబీఎఫ్ పేరును ఉపయోగించుకుని నకిలీ పత్రాలు, గుర్తింపు కార్డులు, పదవుల హామీల పేరుతో ప్రజలను సంప్రదిస్తున్నారనేఆరోపణలుకూడావెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ద్రోణం రాజు రవికుమార్‌తో పాటు శర్మ, మోహన్ ప్రకాష్ తదితరుల పేర్లు కొందరి ఫిర్యాదుల్లో ప్రస్తావనకు వస్తున్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.బాధితుల ఆరోపణల ప్రకారం. ఏ ఐ బి ఎఫ్. లో బాధ్యతాయుతమైన పదవులు ఉన్నట్లు పేర్కొంటూ కొందరు వ్యక్తులు పత్రాలు, నియామక ఉత్తర్వులు, గుర్తింపు పత్రాలు చూపించి పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ద్రోణం రాజు రవికుమార్ ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించారని, ఆయనతో సంబంధం ఉన్న బృందం ద్వారా పలువురిని సంప్రదించి డబ్బులు తీసుకున్నారని కొందరు ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారంలో ఇప్పటివరకు సుమారు రూ.50 లక్షల వరకు డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని బాధితులు పేర్కొంటున్నారు. అయితే ఈ మొత్తం, లావాదేవీలు, పత్రాల ప్రామాణికత వంటి అంశాలు అధికారిక దర్యాప్తు ద్వారా నిర్ధారించాల్సి ఉంది.సమగ్ర దర్యాప్తుకు డిమాండ్ ఏ ఐ బి ఎఫ్ పేరుతో ఎవరు అధికారికంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారో స్పష్టత ఇవ్వాలని, సంస్థ పేరును దుర్వినియోగం చేస్తున్నట్లు తేలిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.నకిలీ పత్రాలు తయారు చేశారనే ఆరోపణలు నిజమైతే వాటి మూలాలను గుర్తించాలని, డబ్బులు చెల్లించినట్లు చెబుతున్న బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులు, వాట్సాప్ సంభాషణలు, అందజేసిన పత్రాలను పరిశీలించాలని వారు కోరుతున్నారు.అదేవిధంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు . ఏఐబిఎఫ్ తో ఉన్న అధికారిక సంబంధం ఏమిటి, వారికి సంస్థ తరఫున పదవులు లేదా నియామకాలు చేసే అధికారం ఉందా అనే అంశాలపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే ద్రోణం రాజు రవికుమార్, శర్మ, మోహన్ ప్రకాష్ తదితరులపై వచ్చిన ఆరోపణలు ప్రస్తుతం ఆరోపణల స్థాయిలోనే ఉన్నాయని, సంబంధిత వ్యక్తుల వివరణ, పోలీసు ఫిర్యాదులు లేదా దర్యాప్తు సంస్థల నిర్ధారణ అనంతరం మాత్రమే వాటిని తుది వాస్తవాలుగా పరిగణించాల్సి ఉంటుందని సంబంధిత వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.మహిళలు, యువతకు అవకాశాలు కల్పిస్తూ, సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా 'మిషన్--2030'ను దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్తామని ఏఐబీఎఫ్ నూతన జాతీయ నాయకత్వం ప్రకటించింది.అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య ఏఐబీఎఫ్ జాతీయ మీడియా విభాగం ఈ కార్యక్రమంలో ప్రదీప్ జ్యోతి ఏ ఐ బి ఎఫ్ ప్రెసిడెంట్,మాలిని ఏ ఐ బి ఎఫ్ మహిళ ప్రెసిడెంట్,ఎస్ హరి చరణ్, చెరుకుచర్ల రఘు రామయ్య, వెన్నపల్లి జగన్మోహన్ శర్మ, టి బి ఎస్ ఎస్ ఎస్ చైర్మన్ మోతుకూరు రామేశ్వరావు, టి బి ఎస్ ఎస్ ఎస్ ప్రెసిడెంట్ గాయత్రి కులకర్ణి, టి బి ఎస్ ఎస్ ఎస్ మహిళా ప్రెసిడెంట్ ప్రభాకర్ శర్మ, టి బి ఎస్ ఎస్ ఎస్ కార్యదర్శి, నారాయణ,మునిపల్లె శ్రీనివాస్,సుచరిత,వనం కృష్ణ వేణి,రఘునందన్,కులకర్ణి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: ఇలకమర్రి రింరెడ్డి



## తుక్కాపూర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట ఆగస్ట్ 11(లోకల్ గైడ్): తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన రాజూ డైరెక్టర్ లింగాల నర్సవ్వ ఇటీవల మృతి చెందడంతో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సవ్వ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. నర్సవ్వ మృతి కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పంది రాజు, మాజీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, నాయకులు పాగాల కొండల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, దేవునూరి పోచయ్య, బండారు రమేష్ గౌడ్, బైతి స్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగల సాయి, చిక్కుడు ఉపలయ్య, చెరుకు మధుసూదన్ రెడ్డి, భర్రెంకల స్వామి, లింగాల కృష్ణ, మహేష్, వెంకట్, చిక్కుడు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి

### విద్యార్థులకు అవగాహన కల్పించిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 11:ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ప్రతినిధులు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి లో పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, మానవాళికి కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు, గాలి కాలుష్యానికి కారణమవుతున్నాయని, వాటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, రాధిక, కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధృతిక, గ్రీన్ హౌస్ కెప్టెన్ వర్షిణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రజా సంబంధాల అధికారి లయన్ పాషా మాట్లాడుతూ “మన భవిష్యత్తు కోసం ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పునర్వినియోగ వస్తువులను ఉపయోగించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.

## ప్రజా.వాణి పిర్యాదు కు వెంటనే స్పందన .

### ఎట్టకేలకు పూర్తి స్థాయిలో వాడుకలోకి కొందుర్గ్ ఆర్టీసీ బస్టాండ్ మూత్రశాల సముదాయం.. ..

### షాద్ నగర్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి




లోకల్ గైడ్ న్యూస్ 11 కొందుర్గ్..కొందుర్గ్ మండలం కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి దగ్గరగా ఉన్న ఆర్టీసీ మూత్రశాల సముదాయం దాదాపు ఒక్క సంవత్సరం కాలం నుండి అట్టు ప్రాణికులకు ఇటు మండల కేంద్రాన్ని వచ్చు వివిధ గ్రామాల ప్రజలకు పూర్తిగా నిరుపయోగంగా ఉన్నాయి యితే ఇది గమనించిన సాదా నగర్ జిల్లా సాధన సమితి నాయకులు వివిధ రకాలుగా వినూత్నంగా పోరాటం చేసి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు వినతులు. సమర్పించారు కానీ మూత్రశాల సమస్యకు పూర్తి స్థాయి పరిస్కరించలేదు కానీ నేడు షాద్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ షాద్ నగర్ జిల్లా సాధన సమితి నాయకులు ప్రజా వానిలో వచ్చిన దరఖాస్తు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తూ ప్రయాణికులకు మల మూత్ర విసర్జన శాలలు పూర్తి స్థాయిలో వాడుకలోని తెచ్చారు గతంలో మూత్ర శాలకు టెండర్లో మెంటానెన్స్ వచ్చిన అతను సక్రమంగా పనిచేయ లేక పోవటంతో తీవ్ర సమస్య ఏర్పడిందని. ఇప్పుడు అలాంటి సమస్య రాదని వారు తెలిపారు స్థానిక గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ సహకారముతో గ్రామంలో నుండి ఒక్కరని మూత్ర శాలల పరిశుభ్రత పరిరక్షణకై పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి ప్రజలకు వాడుకలోకి తెచ్చామన్నారు ప్రజలకు ఇంతకాలానికైన పూర్తి స్థాయిలో మల మూత్ర విసర్జన శాలలు వాడుకలోని రావడం చాలా సంతోషము అని ప్రయాణికులు తెలిపారు..

## కీసర సర్కిల్‌లో అభివృద్ధి పనులు, నీటి నిల్వ సమస్యలపై సమీక్ష



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 11: మల్కాజిగిరి జోన్ కమిషనర్ చంద్రాపురి, జవహర్‌నగర్‌లలో చేపట్టనున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పాపయ్య కాలనీలో గుర్తించిన నీటి నిల్వ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నీటి నిల్వ సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన, సకాలంలో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పౌర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కూడా సూచించారు. లక్ష్యంతో కూడిన చర్యలు, మెరుగైన మౌలిక సదుపాయాలతో పటిష్ఠమైన కాలనీల నిర్మాణమే తమ ధ్యేయమని అధికారులు తెలిపారు.

## కాజీపేట వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు అండగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(లోకల్ గైడ్ న్యూస్):కాజీపేట వైఎస్సార్ నగర్ లో నివసిస్తున్న గుడిసెవాసులు నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి, కొందరు వ్యక్తులు తమను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు. గుడిసెవాసుల సమస్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా విని, వెంటనే స్పందించారు. వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,మీకు అండగా నేను ఉన్నాను. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. మీకు ఎలాంటి ఇబ్బంది కలిగినా నా దృష్టికి తీసుకురండి. చట్టపరంగా మీకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాను అని గుడిసెవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అంకుస్, పసునూరి మనోహర్, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమార్, సుంచు అశోక్, 62 డివిజన్ అధ్యక్షులు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త అరుణ్ మృతి బాధాకరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్



షాద్‌నగర్: షాద్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అరుణ్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. అరుణ్ మృతి విషయం తెలుసుకున్న రవీందర్ యాదవ్, షాద్ నగర్ చేరుకొని ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ కోసం అరుణ్ చేసిన సేవలను ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ స్మరించుకున్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, బీఆర్ఎస్ శ్రేణులకు తీరని లోటని అన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి.

### అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నకిరేకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి , సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్షించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు తదితర ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన పాలన, సేవలు అందించేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పనకు ఖచ్చితమైన సమాచారం అందించాలి

### అధికారులకు కలెక్టర్ భవేష్ మిశ్రా దిశానిర్దేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 11 : జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డీ . సీ . హెచ్ . బీ ) రూపకల్పన కోసం ఖచ్చితత్వంతో కూడిన నాణ్యమైన సమాచారం అందించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో, ఆయా రంగాల ప్రముఖులతో జనగణన--2027కు సంబంధించి జిల్లా స్థాయిలో రూపొందించే హ్యాండ్‌బుక్ కు అందించాల్సిన సమాచారం విషయమై చర్చించి సూచనలు చేశారు. విద్యా, వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, సమాచార వ్యవస్థ, బ్యాంకింగ్, రుణ సదుపాయాలు, విద్యుత్, ఇంధన వనరులు, భూమి, సాగునీటి వినియోగం, వ్యవసాయం, చేతివృత్తులు, కళలు, సాహిత్యం, ప్రముఖ వ్యక్తులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు, అటవీ ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు, పరిశ్రమలు, పురావస్తు సంపద తదితర అంశాలకు సంబంధించిన జిల్లా సమాచారాన్ని ఖచ్చితత్వంతో అందించేలా చూడాలన్నారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రాబోయే పది సంవత్సరాల పాటు సమాచార సేకరణ, ప్రణాళికల రూపకల్పనకు ఎంతో ఉపయుక్తమైన గ్రంథంగా నిలుస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సమాచార సేకరణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారం రోజులలో సంబంధిత శాఖలు సమాచారాన్ని సేకరించి అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జి సీ.పీ.ఓ కిషన్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్లకు తక్షణమే 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలి: హరీశ్‌రావు



సిద్దిపేట ఆగస్ట్ 11(లోకల్ గైడ్): జిల్లాలోని రిజర్వాయర్లకు తక్షణమే 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అడ్వైజరీ కమిటీకి ఆయన లేఖ రాశారు. జిల్లా ఇరిగేషన్ అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరగనున్న నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో ఎదురయ్యే నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని పలు అంశాలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా తక్షణ చర్యలు చేపడితే వచ్చే వానాకాలం వరకు ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించవచ్చని పేర్కొన్నారు.కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో నిర్మించిన అన్నపూర్ణ, రంగనాయకసాగర్, కొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లలోకి ప్రతిఏటా ఈ సమయానికి మిడ్‌మానేరు నుంచి నీటిని ఎత్తిపోసేవారని, అయితే ఈ ఏడాది ఇప్పటివరకు ఎత్తిపోతలు ప్రారంభించలేదని తెలిపారు.అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్లు ప్రస్తుతం డెడ్ స్టోరేజీలో ఉండగా, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కూడా అడుగంటే పరిస్థితిలో ఉన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తక్షణమే 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లను నింపాలని కోరారు. దీనివల్ల భూగర్భజలాలు పెరిగి వానాకాలం పంటలకు రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ ఏడాది కేవలం 65 శాతం మంది రైతులే వానాకాలం పంటలు సాగు చేశారని, సాగునీరు అందుబాటులో ఉండదనే కారణంతో పలువురు రైతులు మంచి భూములను సైతం బీడుగా ఉంచారని తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు గట్టెక్కాలంటే రిజర్వాయర్లను నింపడం అత్యవసరమని అన్నారు.2027 జూలై వరకు ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో, అప్పటివరకు సాగు, తాగునీటి అవసరాలకు ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే నీటిని నిల్వ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎత్తిపోసిన నీటిని వినియోగించిన తర్వాత యాసంగి పంట సమయంలో మళ్లీ నీటిని ఎత్తిపోసుకునేలా మిడ్‌మానేరులో జిల్లాకు సరిపడా నీటిని నిల్వ ఉంచాలని కోరారు.జిల్లాలో తాగునీటి అవసరాలకే సుమారు 6 నుంచి 7 టీఎంసీల నీరు అవసరమవుతుందని, వరి, ఆయిల్‌పామ్ తదితర పంటలు సాగు చేసిన రైతులు నీటి ఎత్తిపోతల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. “రైతులు నీటి కోసం ఎదురుచూస్తుంటే రిజర్వాయర్ల దుస్థితి చూస్తే దుఃఖం వస్తోంది” అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.గోదావరిలో నీటి ప్రవాహం ఉన్నప్పుడే వేగంగా నీటిని ఎత్తిపోసి ఉంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఇప్పటికైనా పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## వార్డులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు: హరీశ్‌రావు



సిద్దిపేట ఆగస్ట్ 11(లోకల్ గైడ్): మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆధ్వర్యంలో, హైదరాబాద్‌కు చెందిన సింధు ఆసుపత్రి సౌజన్యంతో సిద్దిపేట పట్టణంలోని ప్రతి వార్డులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి తెలిపారు.స్క్రీనింగ్ టెస్టుల్లో భాగంగా మంగళవారం నాసర్‌పూర్ 31వ వార్డులోని మహిళా భవన్‌లో రెండో రోజు పరీక్షలను నిర్వహించారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు పట్టణంలోని వివిధ వార్డుల్లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం ద్వారా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ అనంతరం మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ముందస్తుగా గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్ లక్షణాలు గుర్తించిన వారికి అవసరమైన తదుపరి పరీక్షలు, చికిత్స, ఆపరేషన్ తదితర వైద్య సేవలను ఆసుపత్రి ద్వారా అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మహిళలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను వినియోగించుకోవాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జలసిరి అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు కలెక్టర్ భవేష్ మిశ్రా

### హౌసింగ్, వన మహోత్సవం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై అధికారులతో సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గై?డ్ ), ఆగస్టు 11 : భూగర్భ జలాలను పెంపొందించేందుకు, వర్షపు నీటిని నిలువ చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. ఎల్ నినో వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్న ప్రస్తుత తరుణంలో జలసిరి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విస్తృత స్థాయిలో ఇంకుడు గుంతలు, ఫాంపాండ్స్ తదితర నిర్మాణాలు జరిపించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం జలసిరి, హౌసింగ్, వన మహోత్సవం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా ఫాంపాండ్స్, ఇంకుడు గుంతల నిర్మాణాలు జరగని మండలాల ఎంపీడీఓ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చొరవ చూపాలని, క్షేత్రస్థాయిలో రైతులను, ప్రజలను కలిసి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయంలో అలసత్వం వహించే వారిని సరెండర్ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం జీతాల కోసం పని చేయకూడదని, ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యతను గుర్తెరిగి అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నైరుతీ రుతుపవనాలు మొట్టమొదటగా ప్రవేశించే కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా సాధారణంతో పోలిస్తే 44 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉందని అన్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నీటి సంరక్షణకు ఉపయుక్తంగా నిలిచే ఫాంపాండ్స్, సోక్ పిట్స్ వంటి వాటిని విరివిగా నిర్మించేలా చూడాలన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోయి నీరు అందించక వృధాగా ఉన్న బోరు బావుల వద్ద వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. తమిళనాడులోని తిరువల్లూరు జిల్లాలో వీటి నిర్మాణాల వల్ల 5 నుండి 10 అడుగుల మేరకు భూగర్భ జలాల వృద్ధి చెందాయని, ఇక్కడ కూడా అలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు చొరవ చూపాలన్నారు. కాగా, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలు నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటి, వాటిని సంరక్షిన్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాటిన మొక్కలను ఈ నెల 29న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటకుండా తప్పుడు నివేదికలు సమర్పించిన వారి నుండి నిధుల రికవరీ చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిని సమీక్షిస్తూ, సెప్టెంబర్ 15లోపు పూర్తి స్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని గడువు విధించారు. జాబ్ కార్డులు కలిగి ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు వీబీజీరాంజీ కింద వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వం నుండి కేటాయించబడే నిధులు పూర్తిస్థాయిలో వినియోగం అయ్యేలా చొరవ చూపాలన్నారు. గుడిసెలలో నివసిస్తున్న కుటుంబాలకు యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసేందుకు లబ్దిదారుల జాబితా రూపొందించాలని, రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు వీలుగా లబ్దిదారుల జాబితాను తక్షణమే తహసిల్దార్లకు సమర్పించాలని ఎంపీడీఓలను ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఫాంపాండ్స్, సోక్ పిట్ల నిర్మాణాలు చేపట్టేలా, ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను, ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్ ఈ.ఈలు, ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
ద్విభాషా దినపత్రిక
జనరల్ న్యూస్
బుధవారం - 12- ఆగష్టు - 2026

## ఘనంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే దంపతుల వివాహ వేడుకలు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రమ దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దంపలు దంపతులకు చరవాణి ద్వారా నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటు సాగిపోతున్న ఎమ్మెల్యే దంపతుల దాంపత్య జీవితం ఆనందమయంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా బెల్లంపల్లి100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పాలు పండ్లు బ్రెడ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత,నాయకులు చిలుముల శంకర్,చినరాజం,దేవసాని ఆనంద్,కన్నూరి వెంకటేష్,జమ్మికుంట విజయ్,నయీం,డి రాజలింగు,కె రాజేష్,బానేష్,కుమార్,ఆకాష్, సత్యవతి,పద్మ,ఖలీల్, ఖదీర్,ఎండి వాజీద్,అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆషాఢ ఉత్సవాలు




నారాయణపేట ఆగస్టు 11:నారాయణపేట జిల్లా కేంద్రంలో మంగళవారం ఆషాఢమాసం ఆఖరి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా పోలకమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.బోనాలు సమర్పిం చారు.అమ్మవారికి మేకలు గోర్లు,కోళ్ళను బలిచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ పెద్దలు పాల్గొ న్నారు.

## బస్వాపురం స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం మోటార్‌సైకిల్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 11: ఖమ్మం జిల్లా సింగరేణి మండలం బస్వాపురం గ్రామ స్టేజి వద్ద సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఇల్లందు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న మోటార్‌సైకిల్ బస్వాపురం స్టేజి వద్ద రోడ్డు దాటుతున్న అదే గ్రామానికి చెందిన భానోత్ భీముడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భీముడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని స్థానికులు వెంటనే గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రేపటి నుంచి శ్రావణ మాసం ... పౌరాణిక ప్రాశస్త్యం



నారాయణపేట ఆగస్టు 11:పవిత్ర శ్రావణమాసం ఈ నెల 13 నుంచి ప్రారంభం అవుతుంది.ఈ మాసంలో ప్రత్యేక పూజ లు,వ్రతాలు చేస్తూ భక్తి పారవశ్యంలో హిందువులు మునిగి తేలుతారు.పౌరాణిక ప్రాశస్త్యంశ్రావణం శివుడు, విష్ణువు, మహాలక్ష్మి, గౌరీదేవులకు అత్యంత ప్రీతిపాత్రమైన పవిత్ర మాసం.ఈ నెలలో వ్రతాలు ఆచరించడం వల్ల కుటుంబంలో ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలు సుమంగళీ యోగం ప్రాప్తిస్తాయనీ బావిస్తారు.ముఖ్యమైన వ్రతాలుఈ మాసంలో మంగళగౌరీ వ్రతం నూతనంగా వివాహ మైన స్త్రీలు మొదటి 5 శ్రావణ మంగళవారాల్లో చేస్తారు. పిండి ప్రమిదలతో దీపారాధన, గౌరీదేవికి తోరాలు సమర్పించడం ద్వారా సౌభాగ్యం స్థిరపడుతుందనీ నమ్మకంవరలక్ష్మీ వ్రతంశ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ఆచరి స్తారు. కలశ స్థాపన చేసి, మహాలక్ష్మిని ఆవాహన చేసి, 9 ముడుల తోరాన్ని కట్టుకోవడం వల్ల దారిద్ర్యం తొలగి ఐశ్వర్యం సిద్ధిస్తుందనీ బావిస్తారు.నిత్య ఆచరణలు శ్రావణ సోమవారం,శనివారంరోజూ సూర్యోదయానికి ముందే నిద్రలేచి ప్రాతఃకాల స్నానం ఆచరించాలి.ఇంటి ముంగిట కళ్లాపి చల్లి, బియ్యపు పిండి ముగ్గులు వేసి, గుమ్మానికి పసుపు- కుంకుమలు అలంక రించాలి.ఉదయం, సాయంత్రం దీపారాధన వెలిగించి విష్ణుసహ స్రనామం లేదా లలితా సహస్రనామం పఠించాలి.శ్రావణ సోమవారం శివునికి పాలు, తేనె, గంగోదకం, మారేడు దళాలతో అభి షేకం చేసి, ఉపవాసం లేదా ఏకభుక్తం ఉండడం వల్ల మనశ్శాంతి, కోరిన కోరికల ఈడేర్పు లభిస్తాయి.తాంబూల దానం చేస్తారు. సాంప్రదాయ అలంకరణశ్రావణ మంగళ, శుక్రవా రాల్లో ముత్తైదువులను ఇంటికి ఆహ్వానించి పసు పు, కుంకుమ, గాజులు, పండ్లు, గుగ్గిళ్లు,శనగలను వాయనంగా అందించాలి.కాళ్లకు పారాణి, చేతులకు ఎర్రటి,ఆకుపచ్చ గాజులు, నల్లపూసలు, మంగళ సూత్రం ధరించి మంగళక రంగా ఉండాలి.పూజలు, దీపారాధన వేళల్లో జుట్టు విరబోసుకోకూడదు.ముడి వేసుకోవడం లేదా అల్లుకో వడం చేయాలి.నియమాలు, వర్జించవలసినవిఉల్లి, వెల్లుల్లి, మాంసా హారం, మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉంటూ సాత్విక ఆహారాన్ని మాత్ర మే తీసుకోవాలి. కుటుం బంలో కలహాలు, కోప తాపాలు, అసత్యాలు మాట్లాడడం వంటివి చేయకూడదు.నెలసరి వస్తే నిరాశ పడాల్సిన పనిలేదు. ఆ సమయంలో పూజలు, కలశాన్ని తాకకుండా విశ్రాం తి తీసుకుని, శుచి అయిన తర్వాత వచ్చే వారం నుం డి వ్రతాన్ని పునఃప్రారం భించవచ్చు.

## మత పెద్దల సమావేశం రేపటికి వాయిదా కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట ఆగస్టు 11:కొన్ని అనివార్య కారణాల దృష్ట్యా, నారాయణపేట జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పూజారులు, ఖాజీలు, పాస్టర్లకు నిర్వహించాల్సిన "బాల్య వివాహాల నిషేధంపై అవగాహన కార్యక్రమం ఈ నెల 13కు ఉదయం వాయిదా పడిందనీ కలెక్టర్ ప్రియాంక తెలిపారు.ముందుగా నిర్ణయించిన ప్రకారం 12న ఉదయం 10:00 గంటలకు సింగారం క్రాస్ రోడ్‌లోని స్కిల్ డెవల ప్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించాల్సిన ఈ అవగాహన కార్యక్రమాన్ని 13 వ తేదీ ఉదయం 10 గంటలకు అదే వేదికలో నిర్వహించనున్నట్లు తెలిపారు .సంబంధిత అధికారులు,పూజారులు, ఖాజీలు, పాస్టర్లు ఈ మార్పును గమనించి 13న నిర్వహించనున్న అవగా హన కార్యక్రమానికి తప్పని సరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

## కోయిల్‌సాగర్ నీటిని మరికల్ మండల రైతులకు విడుదల చేయాలి బిజెపి డిమాండ్




నారాయణపేట ఆగస్టు 11:కోయిల్ సాగర్ నుంచి మరికల్ మండల రైతులకు సాగు నీరు అందించాలని మండల బిజెపి నాయకులు విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.మరికల్ మండల పరిధిలోని రైతులు నాట్లు వేసుకోవడానికి, పంటలు సాగు చేసుకోవడా నికి అవసరమైన సాగునీ టిని కోయిల్‌సాగర్ డ్యామ్ నుండి వెంటనే విడుదల చేయాలనీ కోరారు.సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొ ని అధికారులు, ప్రజా ప్రతి నిధులు వెంటనే స్పందించి కోయిల్‌సాగర్ డ్యామ్ నుం డి మరికల్ మండల రైతు లకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాల న్నారు.సాగునీరు వెంటనే విడుదల చేయకపోతే, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మరికల్ మండలంలోని రైతులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి మరికల్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించా రు.ఈ సమావేశము మండ ల బీజేపీ అధ్యక్షులు వేణు గోపాల్, బీజేపీ నాయ కులు వెంకట్ రెడ్డి, రాజేష్ యాదవ్, శ్రీరామ్, బీజేవై ఎం మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, రవి యాదవ్,పి సి కుంట నరేష్ గౌడ్, నర్సి ములు, మహేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జెండా ఎగురెద్దాం ,బిజెపి నేత మల్లేష్



నారాయణపేట ఆగస్టు 11:ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన సందర్భంగా మంగళవారం నారాయణపేట బిజెపి నాయకులు డి.మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం స్వతంత్ర ఉద్యమం నాటికి దేశంలో దాదాపు 10 కోట్ల మంది భారతీయులు తమ తమ ఇళ్లపై 15 ఆగస్టు నాడు మరి అంతకు ముందు మూడు రోజులు జాతీయ జెండాను ఆవిష్కరించి కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడ్డరని అన్నారు.ఆ పిలుపుకు కొనసాగింపుగా ఈ సంవత్సరము “”1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం”” స్ఫూర్తితో ఆగస్టు 9 నుండి 17 ఆగస్టు వరకు దేశవ్యా ప్తంగా ప్రతి ఊరిలో ప్రతి ఇంటి పై భారత జాతీయ జెండాను ఎగురవేసి జాతీ య స్ఫూర్తిని పెంపొందించా లని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 10వ తేదీ నుండి 15 ఆగస్టు వరకు ప్రతి ఒక్కరూ ఈ “”పూర్వ జెండా ప్రతి ఇంటి పై జెండా”” ఎగరాలని కోరారు.ఇదే స్ఫూర్తితో నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు ప్రతి పల్లెలో ప్రతి ఇంటి పైన జెండాను ఎగుర వేయవల సిందిగా భారతీయులం దరినీ కోరినారు.ఈ పిలుపును అమలు చేసి దేశద్రోహుల ఆట కట్టివే యాలని ప్రతి ఒక్కరిలో జాతీయ జెండాపై భక్తిని పెంచాలని దేశభక్తిని రగి లించాలని జాతి పునర్ నిర్మాణంలో భాగస్వా ములు కావాలని రాజకీ యాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఈ స్వాతం త్ర దినోత్సవ శుభాకాంక్షలు జాతీయ జెండాలు ఎగుర వేసి మరొకసారి దేశభక్తి చాటుకోవాలని పిలుపునిచ్చారు.

# సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి డీఎస్పీ లింగయ్య




నారాయణపేట ఆగస్టు 11: సైబర్ నేరాలు,డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట డీఎస్పీ నల్లపూ లింగయ్య అన్నా రు.మంగళవారంమన ఊరు -- మన పోలీస్ కార్య క్రమంలో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య నారాయ ణపేట మండలం లింగం పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలకు పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమా లు, ప్రజల భద్రతకు తీసు కుంటున్న చర్యలపై అవగా హన కల్పించారు.ఈ సంద ర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ వాల్ ప్రాధా న్యతను డీఎస్పీ వివరిం చారు. ప్రజలకు పోలీస్ శాఖతో మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పడేలా, గ్రామాల్లో శాంతిభద్రతలు, చట్టపరమైన అంశాలు, ప్రజల భద్రతకు సంబంధిం చిన సమాచారాన్ని చేర వేయడంలో పోలీస్ వాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.అనంతరం గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండా లని సూచించారు. అపరి చిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆఫర్లు, బ్యాంకింగ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ టి పి,పిన్,సి వి వి బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వ ర్డ్‌లు ఇతరులకు వెల్లడించ వద్దని సూచించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు సమా చారం అందించాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని డీఎస్పీ తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబం ధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని, డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు పోలీ సులకు సహకరించాలని కోరారు.గ్రామాల్లో నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడం, ప్రజల భద్రత ను మరింత పటిష్టం చేయ డంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని డీఎస్పీ తెలిపారు. ముఖ్యమైన కూడళ్లు, ప్రధాన రహదా రులు, రద్దీ ప్రాంతాలు, గ్రామ ప్రవేశ--నిష్క్రమణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ముందుకు రావా లని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు గ్రామ ప్రజలు సహకరించా లని డీఎస్పీ కోరారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం. పోలీసులకు ప్రజలు సహకరిస్తే గ్రామాల్లో నేరాలను మరింత సమ ర్థవంతంగా నియంత్రించ వచ్చు. సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉండి, ఇత రులకు కూడా అవగాహన కల్పించాలి అని డీఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్సై సతీష్ రెడ్డి, పోలీ స్ సిబ్బంది, లింగంపల్లి గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు. పరిశుభ్రతపై నిర్లక్ష్యం.. హోటల్‌కు 63% హైజీన్ రేటింగ్‌మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 11: ఈసీఐఎల్‌లోని శ్రీ గురు రాఘవేంద్ర ఉడిపి వెజిటేరియన్ హోటల్‌లో కాప్రా, మల్కాజిగిరి ఆహార భద్రత అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్‌లో పలు పరిశుభ్రత లోపాలను గుర్తించారు.వంటగది, నిల్వ ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటంతోపాటు నేలలు, గోడలు, ఎగ్జాస్ట్ జిడ్డుగా, జారుడుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈగల బెడద అధికంగా ఉన్నట్లు తెలిపారు. సగం వండిన ఆహార పదార్థాలను మూత, లేబుల్ లేకుండా ఉంచినట్లు గుర్తించారు. కుళ్లిన కొబ్బరికాయలు, నేలపై నేరుగా ఉంచిన కూరగాయలు, ఆహార పదార్థాలు బయటపడ్డాయి.సరైన వెంటిలేషన్, చెత్తబుట్టలు లేకపోవడం, కడిగే ప్రాంతాలు, డ్రైనేజీ అపరిశుభ్రంగా ఉండటాన్ని గుర్తించారు. సిబ్బంది రక్షణ దుస్తులు, తగిన శిక్షణ లేకుండా పనిచేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వైద్య ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు, పెస్ట్ కంట్రోల్ రికార్డులు చూపించలేదని తెలిపారు.తనిఖీల్లో హోటల్‌కు 63 శాతం హైజీన్ రేటింగ్ లభించింది. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా తనిఖీలను మరింత కట్టుదిట్టం చేస్తామని అధికారులు తెలిపారు.

# హింసకు స్వస్తి.. సమాజంలో భాగస్వామ్యం కావాలని డిజిపి సివి ఆనంద్ సందేశం.

**లొంగిపోవాలని గణపతి దంపతులకు పోలీసుల పిలుపు.**

**కాకరాల సమత కి 20 లక్షల రూపాయల చెక్ అందజేత.**

**పునరావాస విధానంతో ఇప్పటివరకు లొంగిపోయిన 23 మందికి రూ.2 కోట్ల వరకు సాయం.**



వాజేడు,లోకల్ గైడ్ ప్రతినిధి :- ఆపరేషన్ కగార్ తో తెలంగాణ ఆంధ్ర చత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతాలలో ఉన్న కర్రెగుట్టలను జల్లెడ పట్టిన భద్రతా బలగాల కృషి వమ్ము కాలేదు. నాడు కర్రెగుట్టల దండకారణ్యంలో తుపాకుల మోతలతో తూటాల వర్షం కురిసి రక్తమోడిన నేల నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో లొంగిన మావోయిస్టుల కంచుకోటలో నేడు అభివృద్ధికి బాటలు పడుతున్నాయి.ఏప్రిల్ 7న కర్రెగుటలలోని సిఆర్పిఎఫ్ 39 పామునూరు బెటాలియన్ ను అప్పటి డిజిపి బి.శివధర్ రెడ్డి సందర్శించి మారుమూల ప్రాంతాల అభివృద్ధి నాంది పలికితే.. సోమవారం కర్రెగుట్టల పర్యటనకు వచ్చిన డీజీపీ సివి ఆనంద్ మరో అడుగు ముందుకు వేసి పామునూరు బెటాలియన్ ను దాటి చెలిమల, డోలి, తడపాల మీదుగా సుమారు 28 కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని పరిశీలించి కర్రెగుటలలో శాశ్వత అభివృద్ధికి అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.డీజీపి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కర్రెగుట్టల్లో ఆయన పర్యటించారు.ఆదివారం రాత్రి జిల్లాకు చేరుకున్న డిజిపి జిల్లాలోనే బస చేసి సోమవారం ఉదయం పామునూరు 39 సిఆర్పిఎఫ్ బేస్ క్యాంపునకు చేరుకున్న ఆయన పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.అక్కడి నుంచి కర్రెగుట్టల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన రహదారి పనులను పరిశీలించారు. పామునూరు, చెలిమల, డోలి, తడపాల మీదుగా సుమారు 28కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని పరిశీలించి అక్కడ జెండా ఎగరవేసి, శాంతికపోతాలని గాల్లోకి వదిలారు. ఈ క్రమంలో అక్కడపనుల్లో అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.పామునూరులో నివాసం ఉంటున్న గుత్తి కోయలకు బియ్యం, దుప్పట్లు అందజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పునరావాస విధానాలతోనే భారీ సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటు.ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మావోయిస్టుల అణచివేతలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి వ్యూహాత్మకంగా అడుగులు వేశామని తెలిపారు. మావోయిస్టుల కంచుకోటలుగా ఉన్న ప్రాంతాలను ఖాళీ చేయించామని, కొందరు ఎన్కౌంటర్లలో మృతి చెందగా.. ప్రభుత్వం తీసుకొచ్చిన పునరావాస విధానాలతో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కూడా అందించామని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతం అరణ్య ప్రాంతమైనప్పటికీ అటవీశాఖతో కలిసి చూడదగ్గ ప్రదేశాలను గుర్తించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని డీజీపీ వెల్లడించారు.40 ఏళ్ల మావోయిస్టు జీవితం.. జనజీవన స్రవంతిలోకి..దాదాపు నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో అండర్‌గ్రౌండ్‌లో కొనసాగిన సీపీఐ (మావోయిస్టు) సీనియర్ నాయకురాలు కాకర్ల సమత అలియాస్ మాధవి, షకీలా, దుర్గా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ములుగులో డీజీపీ సీవీ ఆనంద్ విలేకరుల సమావేశంలో ఆమె నేపథ్యం, పార్టీ బాధ్యతలు, కుటుంబ వివరాలు, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస సదుపాయాలను వెల్లడించారు.1985లో వైజాగ్ ప్రాంతంలో నక్సలైట్ కార్యకలాపాలకు ప్రభావితమైన సమత అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లినట్లు డీపీజీ తెలిపారు. అప్పటి నుంచి సుమారు 40 ఏళ్లపాటు వివిధ ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీకి పనిచేశారన్నారు. హైదరాబాద్ కమిటీలో సుమారు పదేళ్లు, నల్లమలలో నాలుగేళ్లు, ఉత్తరప్రదేశ్ ఏరియా కమిటీలో రెండేళ్లు, గుజరాత్ గోల్డెన్ కారిడార్ కమిటీ' లో రెండేళ్లు, మహారాష్ట్ర ఏరియా కమిటీలో ఐదేళ్లు, కర్ణాటక--మహారాష్ట్ర ఉమ్మడి కమిటీలో పదేళ్లు పనిచేసినట్లు వివరించారు.సమత సాయుధ కార్యకలాపాలతో పాటు పార్టీ సిద్ధాంతపరమైన, డాక్యుమెంటేషన్ బాధ్యతలు నిర్వహించినట్లు డిజిపి తెలిపారు. సెంట్రల్ కమిటీ తీర్మానాలు, పార్టీ పత్రాల రూపకల్పన, సిద్ధాంతపరమైన అంశాల రచన, అనువాదాలు, మహిళా సమస్యలపై వ్యాసాల రచన, క్యాడర్‌కు అవగాహన కల్పించడం వంటి బాధ్యతలు చేపట్టారన్నారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతికి సీసీ స్టాఫ్ మెంబర్‌గా కూడా పనిచేసినట్లు సమత వెల్లడించిందన్నారు.సమత సోదరి కాకర్ల సునీత అలియాస్ బద్రి కూడా సీనియర్ మావోయిస్టు నాయకురాలిగా పనిచేసి గత ఏడాది తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు డీజీపి తెలిపారు. మరో కజిన్ సోదరి కాకర్ల పద్మ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో మావోయిస్టు కార్యకలాపాల్లో పనిచేసిందన్నారు. 2018లో అరెస్టయిన ఆమె ప్రస్తుతం బెయిల్‌పై చెన్నైలో ఉంటున్నట్లు వెల్లడించారు.సమత భర్త పటేల్ సుధాకర్‌రెడ్డి మావోయిస్టు పార్టీలో సీనియర్ క్యాడర్‌గా, మిలిటరీ కమిషన్, పార్టీ ఇంటెలిజెన్స్ విభాగాల్లో కీలకంగా పనిచేసినట్లు డీజీపి తెలిపారు. 2010లో జరిగిన ఎదురుకాల్పుల్లో సుధాకర్‌రెడ్డి మృతి చెందినట్లు చెప్పారు.మావోయిస్టుల పునరావాసంలో తెలంగాణ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తోందని డిజిపి సీవీ ఆనంద్ తెలిపారు. సరెండర్ అయిన వారికి ఆర్థిక సాయం, సామాజికంగా స్థిరపడేందుకు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి హామీ మేరకు ఉచిత వైద్య చికిత్స కోసం ఆరోగ్య రక్షణ కార్డులు జారీ చేసి పంపిణీ చేసినట్లు వెల్లడించారు.సరెండర్ అయిన వారు గౌరవప్రదంగా జీవించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని డిజిపి తెలిపారు. వృత్తి లేదా వ్యాపారం చేయాలనుకునే వారికి శిక్షణతో పాటు రుణాలు అందించి స్వయం ఉపాధికి సహకరిస్తామన్నారు. ఆరోగ్య, కేసులు లేదా ఇతర సమస్యలు ఉంటే పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. సరెండర్ అయిన వారిని పూర్తిగా జనజీవన స్రవంతిలో కలపడం పునరావాస విధానం లక్ష్యమన్నారు.పునరావాస విధానం కింద ఇప్పటికే 23 మంది సరెండర్ అయిన మావోయిస్టులకు దాదాపు రూ.2 కోట్ల వరకు ఆర్థిక సాయం అందించినట్లు డిజిపి తెలిపారు. సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ, పార్టీ మెంబర్ లేదా ఇతర క్యాడర్ అనే తేడా లేకుండా సరెండర్ తర్వాత సాధారణ జీవితంలో స్థిరపడేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు.మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, ఆయన భార్యతో పాటు అండర్‌గ్రౌండ్‌లో ఉన్న సీనియర్ నాయకత్వం హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని పోలీసులు మరోసారి విజ్ఞప్తి చేశారు.మావోయిస్టు కార్యకలాపాలకు గతంలో కీలకంగా ఉన్న ప్రాంతం కావడంతో హైదరాబాద్‌కు బదులుగా ములుగులో కార్యక్రమం నిర్వహించినట్లు డిజిపి సివి ఆనంద్ తెలిపారు.తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ మధ్య దట్టమైన అటవీ ప్రాంతం గతంలో మావోయిస్టు కార్యకలాపాలకు కారిడార్‌గా ఉండేదని, ఈ ప్రాంతంలో పర్యటించి సరెండర్ క్యాడర్‌తో నేరుగా మాట్లాడినట్లు చెప్పారు. వారి సమస్యలు, పునరావాస విధానంలోని లోపాలు, కేసుల సమస్యలను తెలుసుకున్నామని, అవసరమైతే కేంద్ర, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు.మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచి సమాజంలో కలిసిపోవాలని డిజిపి సీవీ ఆనంద్ పిలుపునిచ్చారు. సరెండర్ అయిన వారు తిరిగి అండర్‌గ్రౌండ్ బాట పట్టకుండా కుటుంబాలతో కలిసి గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయడమే ప్రభుత్వ పునరావాస విధానం లక్ష్యమన్నారు.“సరెండర్ అయిన వారికి ఏ సహాయం కావాలన్నా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉపాధి, శిక్షణ, రుణాలు, ఆరోగ్య సమస్యలకు వైద్య సాయం అందిస్తాం. వారు సాధారణ పౌరులుగా జీవించాలన్నదే మా ప్రధాన ఉద్దేశం” అని తెలిపారు.కర్రెగుట్టలో పర్యటనలో డిజిపి సివి ఆనంద్ తో పాటు మల్టీజెన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజి కార్తికేయ, రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, సిఆర్పిఎఫ్ ఎడిజి విక్రమ్ సింగ్, ఇంటెలిజెన్స్ ఎస్పి సింధు శర్మ, ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, డి ఎఫ్ ఓ వికాస్ మీనా, ఏ ఎస్ పి మనన్ భట్ ఐపిఎస్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఇలకమర్రి రాంరెడ్డి



## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం..
## రైతులు ఆరుతడి పంటల వైపు మళ్లాలి: కలెక్టర్ హైమావతి





సిద్దిపేట, ఆగస్టు 11(లోకల్ గైడ్): ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో జిల్లాలోని రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా నీటిపారుదల సలహా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు పాల్గొన్నారు.జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రస్తుతం పరిమితంగా నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. అన్నపూర్ణ సాగర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, శనిగరం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రాజెక్టుల్లోకి కొత్తగా నీరు చేరడం లేదని కలెక్టర్ హైమావతి అన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిని తాగునీటి అవసరాల కోసం కేటాయించినందున రైతులు వరి సాగు చేయకుండా కందులు, పెసర్లు, మినుములు, చిరుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి తదితర ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.గత ఏడాది జిల్లాలో 4.82 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కాగా, 3.68 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించడంతో ఇప్పటివరకు సుమారు 70 వేల ఎకరాల్లో పంట మార్పిడి జరిగిందన్నారు. ఆగస్టు 15 తర్వాత ఆముదం, పత్తి, నూనెగింజల పంటలను సాగు చేసుకోవచ్చని సూచించారు.ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు కురిస్తే సాగునీటి ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి మాట్లాడుతూ వర్షాభావంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేసి గూడవల్లి, హల్దివాగు ప్రాంతాల్లోని చెక్‌డ్యామ్‌లను నింపితే రైతులకు కొంత మేర సాగునీటి సౌకర్యం కల్పించవచ్చని సూచించారు.సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పంపిన లేఖను కలెక్టర్ సమావేశంలో చదివి వినిపించారు. గోదావరి నది నుంచి నీటిని లిఫ్ట్ చేసి ప్రాజెక్టులను నింపి రైతులకు సాగునీరు అందించాలని, తద్వారా భూగర్భ జలాలను పెంచే చర్యలు చేపట్టాలని లేఖలో కోరినట్లు తెలిపారు.సమావేశంలో ఇరిగేషన్ అధికారులు సత్యనారాయణ రెడ్డి, సూర్యకిరణ్, లక్ష్మణ్ పల్లంరాజు, డీఐఓ నాగరాజు, ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్--ఎల్‌ఓసీపై ఓఎస్డీతో ఎమ్మెల్యే భేటీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 11: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా జారీ చేసే లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్‌ను కలిశారు.ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం మంజూరయ్యే సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీ దరఖాస్తుల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై ఓఎస్డీతో ఎమ్మెల్యే చర్చించారు. అర్హులైన బాధితులకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య సాయం కోసం వచ్చే నిరుపేదలకు ఇబ్బందులు కలగకుండా సీఎంఆర్‌ఎఫ్--ఎల్‌ఓసీ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలకు అండగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్...
## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు...




వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(లోకల్ గైడ్ న్యూస్):అన్నివర్గాల ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం ఐనవోలు మండలానికి చెందిన కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ 47 మంది ఆడపడుచులకు 47లక్షల 05వేల 452 రూపాయల విలువైన చెక్కులను సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ పేదింటి ఆడుపచులకు వరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లిళ్ల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి వద్దకే తీసుకెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోహన్ గౌడ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు శంకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి,జేబిఎం జిల్లా చైర్మెన్ రుగ్వేద్ రెడ్డి,జిల్లా సెక్రెటరీ సాంబయ్య,మహేష్ గౌడ్,ఎలిశా,సీనియర్ నాయకులు మధు,రాకేష్ రెడ్డి,రాజు, లక్ష్మణ్ రావు,సర్పంచులు,వార్డు సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కన్నీళ్లు తుడవడమే లక్ష్యం..
## సంక్షేమమే ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ధ్యేయం

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి




ఖమ్మం జిల్లా, వైరా : లోకల్ గైడ్, ఆగష్టు 11 : పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడబిడ్డల వివాహం పేద తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలిచి వారి కష్టాల్లో భాగస్వామిగా ఉండటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో తోడ్పాటునందిస్తోందని రాందాస్ నాయక్ తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయం కొంతైనా ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అన్నారు.

### ప్రతి అర్హుడికీ సంక్షేమ ఫలాలు అందాలి :

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళల సాధికారత, యువతకు అవకాశాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని పేర్కొన్నారు.వైరా నియోజకవర్గ ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మత్స్య మహిళా
## పరిశ్రామిక సహకార సంఘం నూతనకమిటి ఎన్నిక

నూతన అధ్యక్షురాలిగా ఎలామోని స్వప్న ఏకగ్రీవ ఎన్నిక




ఇబ్రహీంపట్నం ఆగష్టు 11(లోకల్ గైడ్ )రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో నూతనంగా మత్స్య మహిళ సహకార సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ అధ్యక్షురాలు సోప్పరి మంగమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలక్షన్ ఆఫీసర్ ఆర్ సీతారాం హాజరయ్యారు ఆయన సమక్షంలో ఈ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షారాలుగా ఎలామోని స్వప్న, ఉపాధ్యక్షురాలిగా చెనమోని కలమ్మ, సెక్రటరీ గా పూజారి మంజుల, డైరెక్టర్స్ గా పొలామోని శారదమ్మా, యాట లక్ష్మమ్మ, సోప్పరి మంగమ్మ, సోప్పరి లావణ్య, బొల్ల మంజుల,యాట మంజుల ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా నూతన అధ్యక్షురాలు మాట్లాడుతూ నా పై నమ్మకం తో నన్ను ఎన్నుకునందుకు ధన్యవాదములు తెలుపుతూ సహకార సంఘం అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని సంఘాని అభివృద్ధి పాదంలోముందుండి నడుపుతనని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వేరుశనగ నూనె ప్రాసెసింగ్ యూనిట్‌కు స్థలం కేటాయించాలి. కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ఆగస్టు 11:దామరగిద్ద మండల కేంద్రం లోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం పరిశీలించా రు.మండల మహిళా సమా ఖ్య కార్యాలయం పక్కన ఉన్న భవనంలో 2019 సంవత్సరం నుంచి సీజన్ వారీగా మహిళా సమాఖ్య సభ్యులు సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌ను నిర్వహిస్తున్నట్లు డీపీఎం జయన్న కలెక్టర్‌కు వివరిం చారు. యూనిట్ ద్వారా వచ్చిన లాభాలు, మహిళ లకు కల్పించిన ఉపాధి అవకాశాలతో పాటు యూనిట్‌లో తయారు చేసిన సీతాఫలం గుజ్జును విదేశాలకు సైతం ఎగుమతి చేసినట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రస్తుత సీజన్‌లో కూడా సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌ను కొనసాగిం చాలని కలెక్టర్ సూచించా రు. ప్రస్తుతం ఉన్న భవనం లో సీతాఫలాలను నిల్వ చేసేందుకు, అవసరమైన ఫ్రిజ్‌లను ఏర్పాటు చేసేందు కు స్థలం సరిపోవడం లేదని మహిళా సమాఖ్య సభ్యు లు కలెక్టర్ దృష్టికి తీసుకువ చ్చారు. యూనిట్ నిర్వహ ణకు అనువుగా పెద్ద గోదాం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.దీనిపై తహసీ ల్దార్ తిరుపతయ్య మాట్లాడుతూ మండలంలో ని కంసాన్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని గుర్తించి నట్లు కలెక్టర్‌కు తెలిపారు. వీలైనంత త్వరగా ఆ స్థలా న్ని సీతాఫలం ప్రాసెసింగ్ యూనిట్‌కు కేటాయించా లని కలెక్టర్ తహసీల్దార్‌ను ఆదేశించారు. అదేవిధంగా వేరుశనగ నూనె ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూడా అనువైన స్థలాన్ని కేటాయించాలని సూచిం చారు.స్థలం కేటాయించే వరకు ప్రస్తుత సీజన్‌లో ఉన్న భవనంలోనే సీతా ఫలం ప్రాసెసింగ్ యూని ట్‌ను కొనసాగించాలని మహిళా సమాఖ్య సభ్యు లకు కలెక్టర్ సూచించారు.మహిళా సంఘాల కార్యకలాపాలపై ఆరాఅనంతరం మండలంలోని స్వయం సహాయక సంఘా ల నిర్వహణ, బ్యాంకు రుణాలు, ఎన్‌పీఏ, కిశోర బాలికల సంఘాల ఏర్పా టు, వీఓ భవనాల నిర్మా ణాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసు కున్నారు.మండలంలో నిర్మాణంలో ఉన్న వీఓ భవనాలను మరో 20 రోజుల్లోపు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయా లని అధికారులను ఆదేశిం చారు. అవసరమైతే 'మై వన్' సాంకేతికతను విని యోగించి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచిం చారు.వీఓ భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్‌చివరగా మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో కొనసాగుతున్న వీఓ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలిం చారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనుల ను త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారు లకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ వెంకట్ రాములు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, ఎంపీడీవో సాయి లక్ష్మీ, మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మంద బాబు
## ఆకస్మిక మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

అమరజీవి మంద బాబు మృతదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన నాయకత్వం



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(లోకల్ గైడ్ న్యూస్):కామ్రేడ్ మంద బాబు ఆకస్మిక మరణం ఎంసీపీఐ(యు) పార్టీకి, ప్రజా పోరాటాలకు తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం రోజు వర్ధన్నపేట మండలంలో ఇల్లంద గ్రామంలో ఎం సి పి ఐ (యు) వరంగల్ డివిజన్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ మంద బాబు ఆకస్మికంగా గుండెపోటుకు గురై అమరుడైన సందర్భంగా ఆయన మృతదేహాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనే కుమారస్వామి కన్నం వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ డివిజన్ కార్యదర్శి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు కనకం సంధ్య గడ్డం నాగార్జున మాస్ సావిత్రి మాలోత్ సాగర్ బాసిపాక రమేష్ తదితరులు పూలమాలలు వేసి ఎర్ర శాలువా పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మంద బాబు ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం జిల్లా పార్టీని కలిచి వేసిందని తన జీవిత కాలము అంతా పార్టీ కోసం పనిచేశాడని ఎన్ని కష్టాలు వచ్చినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం కడవరకు నిలబడ్డాడని అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అడుగుజాడల్లో మొక్కవోని ధైర్యంతో నీతిగా నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతు గా నిలబడ్డాడని అలాంటి వ్యక్తి మరణించడం ఎంతో తీరని లోటని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మంద బాబు భార్య కుమారులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ మండల నాయకులు గుగులోత్ అరుణ్ నాయక్ బత్తిని కుమారస్వామి ఉడుత గణేష్ కొట్టూరి కరుణాకర్ బిక్షపతి కాజా మియా సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో పారిశుధ్యం,
## డ్రైనేజీ సమస్యలపై కమిషనర్ మల్లికార్జున్ క్షేత్రస్థాయి పరిశీలన



సిద్దిపేట ఆగస్ట్ 11(లోకల్ గైడ్): పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సోమవారం పర్యటించి పారిశుధ్యం, డ్రైనేజీ, నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రంతో కలిసి జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన కమిషనర్ పరిసరాలను పరిశీలించారు. పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు పిచికారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.3వ వార్డు రంగధాంపల్లి బతుకమ్మ కుంటను పరిశీలించిన కమిషనర్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నీరు కుంటలో కలవడంతో నీరు కలుషితమవుతోందని స్థానికులు చేసిన ఫిర్యాదుపై వివరాలు తెలుసుకున్నారు. డ్రైనేజీ నీరు కుంటలోకి చేరకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు.అనంతరం 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో నూతన ఇంటి నిర్మాణానికి మంజూరైన అనుమతులకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపడుతున్నారన్న ఫిర్యాదు మేరకు నిర్మాణ ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. అనుమతులకు అనుగుణంగానే నిర్మాణ పనులు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ కేడీసీలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,రాజ్యాంగం కల్పించిన హక్కుల తో పాటు పౌరులుగా మన బాధ్యతలను కూడా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అన్నారు. మంగళవారం హనుమకొండ లోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (జదీజ)వరంగల్ ఫీల్డ్ కార్యాలయం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' పై రెండు రోజుల ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ ఔట్రీచ్ ప్రోగ్రాం ఫోటో ఎక్సిబిషన్ ను పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ తరుణ్ కుమార్ బోడా సీబీసీ రూపొందించిన జాతీయ పతాకం యొక్క ప్రస్థానం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పై ఫోటో ఎగ్జిబిషన్‌లోని అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడటంతో పాటు దేశ అభివృద్ధిలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని సూచించారు. మన రాజ్యాంగంలో రాసుకున్న హక్కులు, బాధ్యతలు ఏవైతే ఉన్నాయో పౌరులుగా మన బాధ్యత ఏంటి అనేవి ఇలాంటి కార్యక్రమాలు మనకి గుర్తు చేస్తాయన్నారు. ఎప్పుడూ మనం హక్కుల కోసం పోరాడడం అనేది ఒక నాణేనికి ఒక వైపు మాత్రమే. ఇంకోవైపు మన బాధ్యత ఏముంది అనేది తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. మనకి దక్కిన స్వాతంత్ర్యానికి మనం గౌరవం, విలువ ఇస్తూ, భవిష్యత్తు తరాలకి ఎటువంటి సమాజాన్ని అందిస్తామో అనేది మనపైనే ఆధార పడి ఉంటుందన్నారు. దేశాభివృద్ధి, భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మిమ్మల్ని మీరు ఎలా మలుచుకుంటారు అనేది మీ చేతుల్లోనే ఉంటుందని యువతను ఉద్దేశించి అన్నారు. మీ జీవితాలు మీరు ఎలా మలుచుకుంటారు అనేది వందకి వంద శాతం మీ చేతుల్లోనే ఉంటుందని, కష్టపడి మన జీవితాన్ని మనమే మెరుగుపరచు కోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూకేంద్ర సమాచార మరిప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విద్యార్థులు చాలామంది ఉత్సాహంగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యం కోసం జరిగిన త్యాగాలు, పోరాటాల జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించడం మన అదృష్టం అని అన్నారు. ఇంత గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను వారసత్వంగా పొందడం మనకు లభించిన గొప్ప అవకాశమని తెలిపారు. మన రాజ్యాంగాన్ని పొందడం మన అదృష్టం అని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మనకు ఉన్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీని, జనవరి 26వ తేదీని ఎంతో ఘనంగా జరుపుకుంటామని, ఇలాంటి కార్యక్రమాలను కూడా ప్రతి సంవత్సరం స్వాతంత్ర్యం వెనుక ఎంతటి కృషి, త్యాగం, పోరాటం దాగి ఉందో మనం ఎప్పటికీ మరచిపోకూడదనే ఉద్దేశంతో నిర్వహిస్తుంటామని అన్నారు. మనం ఈరోజు చూస్తున్న జాతీయ పతాకం ఒక్క రోజులో రూపుదిద్దుకున్నది కాదు అని దాని వెనుక ఎన్నో సంవత్సరాల కృషి, ఎన్నో పోరాటాలు ఉన్నాయని తెలిపారు. మనం పొందిన స్వేచ్ఛను, మనకు లభించిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంతో కృతజ్ఞతతో గుర్తుంచుకోవాలని అన్నారు. మనకు లభించిన ఈ స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు, భవిష్యత్ తరాలకు మరింత బలమైన ప్రజాస్వామ్యాన్ని అందించేందుకు మన వంతు కృషి చేయాలన్నారు.కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర సమాచార శాఖ ఆద్వర్యం లో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' పై పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. విద్యార్థులలో దేశం పట్ల బాధ్యత పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమం లో కళా బృందాలు 'హర్ ఘర్ తిరంగా' పై ప్రదర్శించిన యక్షగానం విద్యార్థులను కట్టుకుంది. క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రజనీ లత,ప్రోగ్రామ్ ఇన్చార్జి సమత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## గురజాల గ్రామంలో ఘనంగా వనమహోత్సవం




బెల్లంపల్లి (లోకల్ గైడ్)గురజాల గ్రామపంచాయతీలో సర్పంచ్ వంగ రాములు ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా గురజాల గ్రామపంచాయతీలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు ఏదో ఒక సందర్భంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్,కార్యదర్శి వరప్రసాద్,వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 ప్రక్రియలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.మంగళవారం జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈఆర్ఓలు,ఎఈఆర్ఓలు,బిఎల్ఓలు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ,పునర్వ్యవస్థీకరణ,మార్పులు,చేర్పులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అక్టోబర్ 1,2026ను అర్హత తేదీగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ2026 ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లాలోని చెన్నూర్ (ఎస్ సి),బెల్లంపల్లి (ఎస్ సి), మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాల ప్రతిపాదిత మార్పులు,కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,పేర్ల మార్పు తదితర వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించినట్లు తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం ఉన్న 747పోలింగ్ కేంద్రాలకు అదనంగా 18కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం,22పోలింగ్ కేంద్రాల స్థానాలను మార్చడం,ఒక పోలింగ్ కేంద్రం పేరును మార్చడం ప్రతిపాదించగా మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 765కు చేరనుందని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో 230నుండి 235,బెల్లంపల్లి నియోజకవర్గంలో 227నుండి 231,మంచిర్యాల నియోజకవర్గంలో 290నుండి 299 పోలింగ్ కేంద్రాల సంఖ్య పెరగనుందని తెలిపారు.ఎన్నికల సంఘం సవరించిన కార్యాచరణ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితా ఈనెల 17న ప్రచురించబడుతుందని,ఈనెల 17నుండి సెప్టెంబర్ 16వరకు క్లెయిమ్‌లు, భ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని,వాటి పరిష్కార ప్రక్రియ అక్టోబర్ 15వరకు కొనసాగుతుందని,తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 19న ప్రచురించనున్నట్లు తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలను పరిశీలించి,ఏవైనా అభ్యంతరాలు,సూచనలు ఉంటే నిర్ణీత గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించాలని సూచించారు.ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.

## జిల్లాలో విద్యావ్యవస్థ బలోపేతం
## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం హాజీపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పథకం,వంటశాల,రిజిస్టర్లు,పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసే చర్యలలో భాగంగా చేపట్టిన అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం ముల్కల్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతు పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,మధ్యాహ్న భోజనం నాణ్యత,విద్యా బోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?
## కారేపల్లి జూనియర్ కళాశాల సమస్యలపై పీడీఎస్‌యూ, పీవైఎల్ గళం

అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి.. మౌలిక వసతులు కల్పించాలి



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 11 : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే పరిష్కరించాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ డిమాండ్ చేశారు . కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అధ్యాపకుల కొరత, సరిపడా తరగతి గదులు లేకపోవడం, ప్రయోగశాల సహాయకులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని గ్రూపుల విద్యార్థులకు ఆంగ్ల బోధన రోజుకు కేవలం రెండు పీరియడ్లకే పరిమితం కావడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలలో గ్రంథాలయం, మధ్యాహ్న భోజనం, సైకిల్ నిల్వ కేంద్రం, భోజనశాల, ప్రహరీ గోడ వంటి కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం దారుణమన్నారు. విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, కళాశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పీడీఎస్‌యూ మండల అధ్యక్షుడు కుమార్, పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ హెచ్చరించారు.

## కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి
## ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లకు త్వరగా అనుమతులివ్వాలి

జంతువుల కదలికలపై వీడియో, ఆడియో

పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి: ఎంపీ కడియం కావ్య....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(లోకల్ గైడ్ న్యూస్):కాకతీయ జూలాజికల్ పార్కు అభివృద్ధికి కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (జూావీూా) నిధులు మంజూరు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్‌ను కలిసి వినతిపత్రం అందజేసి వివరించారు.హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్కులో సింహాల ఎన్‌క్లోజర్, నైట్ షెల్టర్, హైనా, జాకల్, వైల్డ్‌డాగ్ ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లు, సరీసృపాల ఎన్‌క్లోజర్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ అటవీ శాఖ ఇప్పటికే కేంద్ర జూ అథారిటీకి సమర్పించిందని ఎంపీ తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు సవరణలు చేసి డిజైన్లు, డ్రాయింగ్‌లు సమర్పించినందున వాటికి త్వరగా ఆమోదం ఇవ్వాలని కోరారు. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జూలాజికల్ పార్కులో జంతువుల సంరక్షణతో పాటు మొక్కల పెంపకం, పచ్చదనం అభివృద్ధి, పార్కు విస్తరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాంపా నిధులను విడుదల చేసి ఈ పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జంతువుల కదలికలు, ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ వాటి సంరక్షణ, భద్రతను పర్యవేక్షించేందుకు వీడియో, ఆడియో రికార్డింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎంపీ సూచించారు. ఆధునిక పర్యవేక్షణ సదుపాయాలతో జంతువుల సంరక్షణ మరింత సమర్థంగా చేపట్టవచ్చని తెలిపారు. కాకతీయ జూలాజికల్ పార్కును వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ విద్య, ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తే వరంగల్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయని ఎంపీ పేర్కొన్నారు. ఎంపీ డా. కడియం కావ్య చేసిన విజ్ఞప్తులపై కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్ సానుకూలంగా స్పందించారు. కాకతీయ జూలాజికల్ పార్కు అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య వెల్లడించారు.

## మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజులి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(లోకల్ గైడ్ న్యూస్):మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే,కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం 3వ డివిజన్ లోని మహిళలకు అరెపల్లిలోని వికె గార్డెన్స్ లో ఇందిర మహిళా శక్తి చీరాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరల్లో నాణ్యత లోపం ఉండడంతో ఆడపడుచులు వాటిని ఉపయోగించలేకపోయారనీ, మన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మంచి నాణ్యతతో కూడిన, ఉపయోగపడే చీరలను తయారు చేయించి మహిళలకు అందిస్తుందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యతతో కూడిన కానుకను అందజేస్తుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.మహిళలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అరుణకర్,మాజీ కార్పొరేటర్ జన్ను అనిల్ శిభారాణి,సొసైటీ చైర్మెన్ బుద్దే పెద్దన్న,సీనియర్ నాయకులు అభిషేకం,సంపత్,సుధాకర్,రవికుమార్,నాయకులు,కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హేమశ్రీ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

14 ఏళ్ల చిన్నారి మృతిపై తీవ్ర ఆవేదన.. ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

బాధ్యులు ఎవరైనా చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తా



ఖమ్మం జిల్లా, కొణిజర్ల (బస్వాపురం) : లోకల్ గైడ్, ఆగష్టు 11 : 14 ఏళ్ల చిన్నారి చల్లా హేమశ్రీ మృతి విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బస్వాపురం గ్రామంలోని హేమశ్రీ కుటుంబ సభ్యుల నివాసానికి చేరుకుని వారిని పరామర్శించారు. కుటుంబ సభ్యుల కన్నీటి ఆవేదనను చూసి ఎమ్మెల్యే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం హేమశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. పండుగ రోజున సంతోషంగా ఉన్న 14 ఏళ్ల చిన్నారి కొన్ని గంటల్లోనే తమ మధ్య లేకపోవడం అత్యంత హృదయవిదారకమన్నారు. కళ్లముందే తమ బిడ్డను కోల్పోయిన కుటుంబం పడుతున్న బాధను మాటల్లో చెప్పలేమన్నారు.వైద్యం పేరుతో అర్హత లేని వ్యక్తులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే పరిస్థితులు ఉండకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. హేమశ్రీ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఎవరి నిర్లక్ష్యం వల్ల ఈ ఘటన జరిగిందో తేల్చాలని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందిహేమశ్రీ కుటుంబం ఒంటరిగా లేదని, తాను, ప్రభుత్వం వారి వెంటే ఉంటామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భరోసా ఇచ్చారు. ఘటనపై అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకుని, బాధ్యులు ఎవరైనా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు.చిన్నారి హేమశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని హేమశ్రీ చిత్రపటానికి నివాళులర్పించారు.

## డప్పు కొట్టే చెప్పులు కుట్టే మాదిగలకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలి.

టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా, వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు శిరసానోళ్ల బాలరాజు నాయకత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా ఉమ్మడి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా అనంతరం వినతి పత్రం అందజేసిన టిఎంఆర్పిఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ఉటుకూరి కృష్ణ మరియు సూర్యపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ. టి ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయ హస్తం క్రింద 12 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని,మాదిగ దండోరా ఉద్యమకారులకు హైదరాబాదులో 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందజేయాలని, విద్య హక్కు చట్టం 2009 తెలంగాణ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఎస్సీలకు 15% నుంచి 20% వరకు రిజర్వేషన్ పెంచాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీలకు 25 శాతం పూర్తిస్థాయిలో ఉచిత విద్యను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ నాయకులు చిందాల సంపత్ ,కళ్లెపురం అశోక్, పల్లె నాగయ్య వస్కుల కనకయ్య, బొజ్జ వెంకులు శ్రీనివాస్, పాతకోట్ల రమేష్, మామిడి సైదులు, గంగ బేరి శ్రీనివాస్, దంతాల వెంకటయ్య దుబ్బ రమేష్, కత్తి రవీందర్, పాల్వాయి వెంకటయ్య, దుబ్బా శ్యామ్, కంసాలపల్లి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ మంగళవారం బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,పోలీస్ సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు.అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు,రికార్డులు,కార్యాలయ నిర్వహణను పరిశీలించారు.స్టేషన్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని,రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గ్రేవ్,పెండింగ్ కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి,సీడీ ఫైళ్లు,రౌడీ షీట్లు,సస్పెక్ట్ షీట్లు,బైండోవర్ కేసుల వివరాలను ఎస్సై సార్తజ్ పాషాను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేసి,నాణ్యమైన దర్యాప్తు ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నేరాల నియంత్రణలో పోలీసులు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని,నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు,బాధితులతో మర్యాదగా వ్యవహరించి,వారి సమస్యలను ఓర్పుతో విని చట్ట ప్రకారం త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.అనంతరం పోలీస్ సిబ్బంది కిట్‌ను పరిశీలించి,వారి శాఖాపరమైన అవసరాలు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వాహిదుద్దీన్,కౌటాల సిఐ సంతోష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రీకృత వంటశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో పాత వ్యవసాయ మార్కెట్ యాడ్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిఫిన్,మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్ సంస్థ)ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్(కేంద్రీకృత వంటశాల) నిర్మాణ పనులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఆయన వెంట మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు,కార్పొరేటర్ తూముల నరేష్,మంచిర్యాల జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,పలువురు కార్పొరేటర్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో రహదారులు తాగునీరు పారిశుద్ధం వీరు దీపాలు ఉంటే ప్రాథమిక వసతులు మరింత మెరుగుపరచాలి.

అభివృద్ధి పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలతో నిన్నుత సమయంలో పూర్తి చేయాలి.

ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి.

ఎమ్మెల్యే వేముల వీరేశం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నార్కెట్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి , సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేముల వీరేశం గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు, సామర్థ్య వృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి ప్రాథమిక వసతులను మరింత మెరుగుపరచాలని సూచించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేసి, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి పై జాతీయ జండా ఎగురావేయాలి మాజీ ఎమ్మెల్యే యెండాల లక్ష్మి నారాయణ



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 11: దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు 'హర్? గర్? తిరంగా'లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని నిజామాబాదు అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా ఎగురవేసిన అనంతరం యెండల మాట్లాడుతూ భారతీయులలో దేశభక్తిని, ఐక్యత శక్తిని పెంపొందించడం కోసం దేశ ప్రధాని మోదీ హర్? గర్? తిరంగా కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి తమ దేశభక్తిని చాటుకోవాలని ఆయన పేర్కొన్నారు. దేశ విద్రోహశక్తులకు దేశభక్తితోనే సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందే లక్ష్మణరావు





గండిపేట్, ఆగస్టు 11 (లోకల్ గైడ్): నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములు అక్రమ కబ్జాలకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ భూములను కాపాడాలని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందే లక్ష్మణరావు అన్నారు. నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ జాగిర్ లోని సర్వే నంబర్ 42 లోని 1,450 చదరపు గజాల భూమిని మంగళవారం శేర్లింగంపల్లి సబ్ రిజిస్ట్రార్, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, గండిపేట మండల ఎమ్మార్వో ను, హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ అధికారులకు సమాచార హక్కు చట్ట ప్రకారం ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణికొండ జాగీర్ పంచాయతీ కాలనీ గల సర్వే నంబర్ 42 లో 1450 చదరపు గజాల స్థలాన్ని గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిగా సూచిస్తూ ఏర్పాటుచేసిన బోర్డును ఈమధ్య ప్రైవేట్ వ్యక్తులు తొలగించినట్లు సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆ బోర్డును ఏ ప్రక్రియ రికార్డుల ప్రకారం ఏర్పాటు చేశారు రెవెన్యూ అధికారులు తెలపాలని అన్నారు. ఏదైనా సర్వే నంబర్ సరిహద్దుల నిర్ధారణ నిర్వహించారా లేక తనిఖీ నివేదికలు ఫోటోలు దాని తొలగింపులకు సంబంధించిన ఫిర్యాదులు నివేదికలు రెవెన్యూ అధికారులు తీసుకున్న చర్యలను సమర్పించాలని, ప్రభుత్వ భూమిగా వర్గీకరించబడినప్పటికీ అట్టి భూమిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం భౌతికంగా రక్షించక పోవడానికి నమోదు చేసిన గల కారణాలు కూడా సమర్పించాలని ఉన్నతాధికారులను ఆయన కోరారు.

# చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 11:చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చేనేత కార్మికులు కమిషనర్ రాఘవేందర్‌రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేనేత మగ్గాల కు ట్యాగ్ వేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల ద్వారా చేనేత కార్మికులకు ప్రయోజనం కల్పించాలని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి గుర్తింపు కార్డులు మంజూరు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వృద్ధాప్యంలో ఉన్న చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. చేనేత రంగంలోనే ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వారు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, వెంకటేష్, యాదయ్య, బుచ్చయ్య, చక్రపాణి తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సిఎంపిఎఫ్ వివరాలు ఆన్ లైన్ చేయాలి...




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మందమర్రి డివిజన్ లోని సివిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సిఎంపిఎఫ్ వివరాలను ఆన్ లైన్ చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సివిక్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సుమారు 200మంది కాంట్రాక్ట్ కార్మికులకు గత 4సంవత్సరాలుగా కార్మికుల పేరున రికవరీ అయిన సిఎం పిఎఫ్ డబ్బులకు సంబంధించిన లెక్కలు చూపించడం లేదని ఆరోపించారు. గత సంవత్సరం నుండి అధికారులకు సమస్య పరిష్కరించాలని కోరినప్పటికీ కార్మికుల సమస్యను పరిష్కరించడం లేదన్నారు. కనీసం వారి సిఎంపిఎఫ్ చిట్టీలు కూడా ఇవ్వలేదని,కార్మికులు తమ పేరున రికవరీ అయిన డబ్బులు ఏమైపోతున్నాయోనని ఆందోళనకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మందమర్రి డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సిఎంపిఎఫ్ వివరాలను తక్షణమే ఆన్ లైన్ చేయాలని లేనియెడల భవిష్యత్తులో సిఎంపిఎఫ్ కార్యాలయం ముందు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి డివిజన్ వెంకటి,శ్రీనివాస్,దిలీప్,కుమార స్వామి,కృష్ణవేణి,లత,పద్మ,కర్ణ శంకర్,సంధ్య, లలిత,దుర్గ,అమృత, రాజేశ్వరి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలించిన వైస్ చైర్మన్....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలోని17వ వార్డులో ఉర్దూ పాఠశాల ముందు నూతనంగా నిర్మిస్తున్న డ్రైన్,కల్వర్ట్ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కల్వర్టు నిర్మాణంలో చేపడుతున్న నాణ్యత ప్రమాణాలను పరిశీలించి,నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. డ్రైన్,కల్వర్టు నిర్మాణ పనులలో ఎలాంటి నాణ్యత లోపం కనిపించకూడదని సూచించారు. నిర్మాణ పనులలో ఏవైనా అభ్యంతరాలు,అవసరాలు కలిగినట్లయితే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# 42 వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్నదానం'



నారాయణపేట, ఆగస్టు 11 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యం లో ఏడాది పాటు నిర్వహి స్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నారా యణపే ట పట్టణంలోని సత్యనారా యణ చౌరస్తా లో 42 వ రోజు బాటసా రులకు లయన్స్ క్లబ్ అధ్య క్షులు రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగిం ది..ఈ సంద ర్భంగా పట్ట ణానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి,పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ మోహన్ కుమార్ కోనా, సభ్యులు లయన్ కన్నా జగదీష్ ,సచిన్ మంగళగి పాల్గొని కార్య క్రమాన్ని విజయ వంతం చేశారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈనెల 15న నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్,జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం,మంచిర్యాల,నస్పూర్ మండలాల తహసిల్దార్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరు,పారిశుద్ధ్య నిర్వహణ,జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ముఖ్య అతిధి సందేశం,జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికారులు,అనధికారులు, ప్రముఖులు,మీడియా ప్రతినిధులు,ప్రశంసా పత్రాల గ్రహీతలు,ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పత్రాల పంపిణీ,పతాక ఆవిష్కరణ,వేదిక అలంకరణ,పుష్పగుచ్చాలు,వేదిక తయారీ,ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం,నిరంతర విద్యుత్ సరఫరా,అత్యవసర ఏర్పాట్లు,అగ్నిమాపక,వైద్య సేవలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు,సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని,వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,మంచిర్యాల ఏసిపి ప్రకాష్,వివిధ శాఖల జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోశాధికారి నరసింహారావును అభినందించిన పోలీస్ కమిషనర్..




ఖమ్మం,ఆగస్టు11: లోకల్ గైడ్:ఖమ్మం పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నూతన కార్యవర్గంగా ఎన్నికైన పోలీసు అధికారులకు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ తడికమళ్ల నరసింహారావు కోశాధికారిగా ఎన్నికల కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పోలీస్ కమిషనర్ ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూపోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా వ్యవహరించాలని, పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసేలా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు

# బోనమెత్తిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, డాక్టర్ ప్రియాంక అలా

హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వరకల సత్యనారాయణ,

బివైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ బోనాల సంబరాలు



హైదరాబాద్,ఆగస్టు 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్ లకిడికాపూల్‌లోని కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ ప్రియాంక అలా స్వయంగా బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో కలెక్టర్ పాల్గొని బోనం సమర్పించడంతో కార్యక్రమానికి మరింత ప్రత్యేకత చేకూరింది. హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వరకల సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలోబోనాలవేడుకలనుఘనంగానిర్వహించారు. రెవెన్యూ శాఖకు చెందిన అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు బోనాలు, తొట్టెల ఊరేగింపు వైభవంగా చేపట్టారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని పాల్గొనగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక అలా బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేకపూజలునిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో హైదరాబాద్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆమె ఆకాంక్షించినట్లు నిర్వాహకులు తెలిపారు. అధికారుల హాజరుకార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కధిరవన్ పళని, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ కె. నారాయణ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి. జితేందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలనా అధికారి జి. వెంకట్రామ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్ జిల్లా పరిధిలోని డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల సమష్టి భాగస్వామ్యంతెలంగాణ తహసీల్దార్ల సంఘం, ట్రైజా యూనియన్, పాత వీఆర్వోల సంఘం, క్లాస్-4 ఉద్యోగుల సంఘం తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు ఒకే వేదికపై చేరి అమ్మవారి బోనాల ఉత్సవాలను నిర్వహించడం ఉద్యోగుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. వరకల సత్యనారాయణ, రామకృష్ణ ఆధ్వర్యంలో ఘన ఏర్పాట్లుహైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వరకల సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ప్రధాన కార్యదర్శి ఎ. రమేష్, జాయింట్ సెక్రటరీ బాల తులసీరామ్, ట్రెజరర్ కె. శివకుమార్, ఆర్గనైజర్ దశరథ్తో పాటు యూనియన్ కార్యవర్గ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కమిటీ సభ్యులు రాకేష్, బాలకిషోర్, రుమలత్, విజయ్ కుమార్, ఎస్. దీపిక తదితరులు కార్యక్రమనిర్వహణలో భాగస్వాములయ్యారు. బోనాల ఊరేగింపు, పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద పంపిణీ సజావుగా జరిగేలా నిర్వాహకులు చర్యలు చేపట్టారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను అధికారులు,ఉద్యోగులుకలిసిభక్తిశ్రద్ధలతోనిర్వహించడం ఆనందాన్ని కలిగించిందని నిర్వాహకులుతెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# కురవిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ...



లోకల్ గైడ్ ఆగస్టు 11 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో జాతీయ జెండాలతో కదం తొక్కిన విద్యార్థులు, ప్రజలుదేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిన కురవి ప్రజలుకురవి: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కురవి మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. కురవి గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ వీరభద్రస్వామి ఆలయ సెంటర్ వరకు ఉత్సాహంగా కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు, ప్రజలు దేశభక్తి నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కురవి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులతో పాటు రాజకీయ ప్రముఖులు, వ్యాపారస్తులు, రైతులు, విద్యావేత్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్యామ్ సుందర్ శర్మ హాజరై మాట్లాడుతూ, జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు, వ్యాపారులు, రైతులు మరియు ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురవి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కిషన్ నాయక్ జిల్లా కార్యదర్శి నాగరాజు కురవి మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జిన్నె క్రిష్ణ జిల్లా కౌన్సిల్ మెంబర్ రామకృష్ణ గారు మోర్చా అధ్యక్షుడు చీ సత్యం బుక్క శంకర్ రావు జన్నె నరేందర్ నల్ల రమేష్ కొత్త వెంకన్న నాగార్జున స్కూల్ యాజమాన్యం మరియు సిద్ధార్థ స్కూల్ యాజమాన్యం కురవి ఓజూంం స్కూల్ విద్యార్థులు రైతులు దేశ సమైక్య వాదులు పాల్గొన్నారు

# భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు.. జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

రైతుల సమక్షంలో పారదర్శకంగా హద్దుల నిర్ధారణ అక్కడికక్కడే విస్తీర్ణం వివరాలు

రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత



సత్తుపల్లి నియోజకవర్గం బేతుపల్లి, నారాయణపురం, గంగారం గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం/ సత్తుపల్లి, ఆగస్టు- 11: లోకల్ గైడ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం లో మంగళవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంగారం గ్రామంలో పంట పొలాలలో గట్టు వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ సర్వే ను పరిశీలించారు. బేతుపల్లి, అనంతరం నారాయణపురం గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియ పరిశీలించి రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గంగారం, బేతుపల్లి నారాయణపురం, రామగోవిందపురం, యం.వి. పాలెం, రామనగర్, పాకాలగూడెం గ్రామాలలో సుమరు 12 వేల ఎకరాలకు భూ సర్వే కొనసాగుతుందని, 10టీమ్ లలో ఇప్పటి వరకు 4 వేల ఎకరాల రైతుల భూములను రీ సర్వే పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యాంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేసున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. గ్రామంలోని రైతులకు గతంలో కొంత మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కుంటున్న వారికి, అలాగే ఉన్న భూ విస్తీర్ణము కొంతమందికి తక్కువగా నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను రీ సర్వే ద్వారా సరిచేస్తామని అన్నారు. గ్రామంలోనీ ప్రతి రైతుకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా స్వయంగా సర్వేకు వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి, సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. రైతులకు సందేహం ఉన్న మరొక్కసారి, రైతులు విశ్వసించే వరకు పారదర్శకంగా భూ రీ సర్వే చేసి వారితో స్వయంగా ఉన్న భూమి విస్తీర్ణముకు సంతకం కూడా తీసుకుంటామని అన్నారు. భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహాలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచుతామని, ఏలాంటి అభ్యంతరాలు ఉన్న గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


## కుల విచ్చిన్న శక్తులను ఎదుర్కోవాలి... ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలి.... జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న



లోకల్ గైడ్మరిపెడ,ఆగస్టు11కుల విచ్చిన్న శక్తులను ఎదుర్కొని ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న అన్నారు.మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని కనదుర్గ కళ్యాణ మండపంలో డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల పద్మశాలి సంఘం ముఖ్య నేతల సమావేశం మరిపెడ సంఘం అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్(పేపర్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ..పద్మశాలీల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని కోరారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలను నెరవేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు,చలిమల్ల నారాయణ,ఊరుకొండ శ్రీనివాస్,బత్తుల రమేష్,కొండబత్తిని జగదీశ్వర్,కొండబత్తుల వెంకన్న,దాసరి నరేందర్,వెన్నం జనార్ధన్,మేనామ్ వెంకన్న,మాసబత్తిని సతీష్,దిగిజెర్ల ముఖేష్,మేకల యాకయ్య,బాల్యం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు మధురా పూర్ అంగన్వాడి కేంద్రంలో కార్యక్రమం పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల





( లోకల్ గైడ్ షాద్నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంలోని మధురాపూర్ గ్రామపంచాయతీ లోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్స్ సరస్వతి వనజ పద్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా చిన్నపిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ విమల గ్రామపంచాయతీ కార్యదర్శి రాధా జిపిఓ యాదగిరి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. తల్లిపాలు పసిబిడ్డలకు అమృతం అని అప్పుడే పుట్టిన పిల్లల నుండి 6 నెలల వరకు తల్లిపాలులను మాత్రమే తాగించాలని అన్నారు. తల్లిపాల ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని పిల్లలు ఎదగడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మరియు ఆశ వర్కర్లు రజిత కవిత గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠాలు బోధించిన మాజీ మంత్రి .. ఇచ్చిన మాటకు కట్టుబడి భోజనం వండించి, ఒడ్డించిన వైనం..

క్రమశిక్షణ తో చదువుకుని చక్కని భవిష్యత్ నిర్మించుకోవాలి.

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 11:వనపర్తి మండలం అంజనగిరి గ్రామ పాఠశాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థుల కు పాఠాలు బోధించారు. మంగళవారం "సర్" కార్యక్రమంలో భాగంగా ఆయన అంజనగిరి గ్రామంలో పర్యటించారు. అంజనగిరి పాఠశాల విద్యార్థుల కు ఇచ్చిన మాట ప్రకారం స్వయంగా భోజనం వండించి విద్యార్థులతో మమేకమయి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకుని విద్యపట్ల ఇష్టం పెంచుకోవాలన్నారు. విద్యార్థులకు పరిశుభ్రత, మంచినీరు,ఆహార నాణ్యత వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, అధికారులు విద్యతో పాటు క్రమశిక్షణ, సమాజమం లోని పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వపరంగా నిర్వహించే విద్యా సంస్థలలో పర్యటనలు చేస్తూ విద్యాతో పాటు మౌలికవసతుల,ఆహార నాణ్యతపై శ్రద్ధ పెట్టి మెరుగుపరచాలన్నారు . విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారన్నారు.ఆయన భోజనం అనంతరం విద్యార్థిని, విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి మనకు ఆహారాన్ని అందించే రైతు, రైతుకూలీల విశిష్టత తెలిపి తల్లితండ్రులతో పాటు ఉపాధ్యాయులను, రైతులను గౌరవించాలని ఉద్బోధించారు.అదే విధంగా విద్యార్థుల కుష చాక్లెట్స్,అరటి పండ్లు పంపిణీ చేశారు. సర్ కార్యక్రమంలో ఆయన వెంట నందిమల్లఅశోక్, కె.మాణిక్యం, సర్పంచ్ నేనావత్ శాం తమ్మ , దేవకుమార్, రఘువర్ధన్ రెడ్డి, ధర్మా నాయక్, రవిప్రకాష్ రెడ్డి,మాధవ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నరేష్,చిట్యాల.రాము,ఉపసర్పంచ్ రాజు, ధర్మేందర్, యాదగిరి, వాసు, తిరుపతయ్య, స్వామి తదితరులు ఉన్నారు.

## సిపిఐ జెండా ఆవిష్కరణ




కామారెడ్డి ఆగస్టు 11 లోకల్ గైడ్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కేంద్రంలో బస్టాండ్ దగ్గర సిపిఐ జెండావిష్కరణ నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆగస్టు 9 నుండి 14 వరకు కామారెడ్డి జిల్లాలో పాదయాత్ర లు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వము ధరలను పెరుగుదలను తక్షణ అరికట్టాలని పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి లని ప్రతి యువకులకు ఉద్యోగాలు కల్పించాలని. మహిళా రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని కార్మిక హక్కులను పరిరక్షించాలని. అదేవిధంగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్. పెరిగిన ధరలను తగ్గించాలని. రైతుల సమస్యలు పరిష్కరించాలని ఎరువుల ధరలు తగ్గించాలని స్వామినాథ సిఫార్సులు అమలు చేయాలని ఆమె అన్నారు. ఈనెల 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచార పాదయాత్రల కు సిపిఐ పిలుపునిచ్చింది ఈ పాదయాత్ర లు 2026 సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో రామ్ లీలా మైదానంలో జరగబోయే బహిరంగ సభ ర్యాలీ తో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు పాదయాత్రలను సెప్టెంబర్ ఒకటి మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రామారెడ్డి మండల కేంద్రంలో భారీ ర్యాలీ అనంతరం రాజమ్మ తండాలో రైతులతో సదస్సు నిర్వహించడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాల్ రాజ్. నాయకులు ఎస్ డి. హైదర్ రాజమణి దేవయ్య ప్రవీణ్ రఫీ క్. శ్రీనివాస్. మౌలాన్ బి. శుక్రు. రాజ్ మహమ్మద్. శ్యామల. లక్ష్మి. శివప్రసాద్. సంపత్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన యువకుడికి విబిఎన్ ఫౌండేషన్ ఆర్థిక సాయం...



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ .సాగర్ లో ఈ నెల 9న ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన బత్తుల మహేష్ నల్గొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న విబిఎన్ ఫౌండేషన్ డైరెక్టర్ దాసరి నినన్ ఆసుపత్రికి వెళ్లి మహేష్ను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మహేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.మహేష్ తల్లిదండ్రులు మృతి చెందడంతో ప్రస్తుతం అమ్మమ్మ వెంకటలక్ష్మి వద్ద ఉంటున్నాడు. మనవడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో ఆందోళనలో ఉన్న వెంకటలక్ష్మికి దాసరి నినన్ ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ మహేష్ త్వరగా కోలుకునేలా వైద్యులు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఫౌండేషన్ తరఫున అండగా ఉంటామని తెలిపారు.

## కృష్ణవేణీ పాఠశాల విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన

విద్యార్థులకు పంట పొలాల గురించి వివరించిన ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా

ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో పర్యటన





( లోకల్ గైడ్ షాద్ నగర్ ) రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని కృష్ణవేణీ పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో 8,9వ తరగతి విద్యార్థులను వ్యవసాయ క్షేత్ర పర్యటన కై శ్రీరంగపూర్ గ్రామ రైతు గ్రామ సర్పంచ్ రమేశ్ మరియు డిప్యూటీ సర్పంచ్ సుమేర్ ఆధ్వర్యంలో వారి పొలానికి తీసుకొని వెళ్ళారు.అక్కడ విద్యార్తులు పంట నాట్ల నుండి దిగుబడి వరకు ఉండే విధానం మరియు రైతు శ్రమ అతను పడే కష్టాలను వారిని అడిగి తెలుసు కున్నారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,ప్రవీణ్ కుమార్ వ్యవసాయం కోసం కావలసిన నేల, పనిముట్లు మరియు నాణ్యమైన విత్తనాలు,ఎరువుల గురించి చాలా విషయాలు విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధానంగా వ్యవసాయమే జీవనాధరంగా ఉన్న ఏకైక దేశం మన భారత దేశం అని అన్నారు .మన దేశం సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి లో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. తరగతి గదిలోనే విషయాన్ని బోధించే కంటే ఇలా ప్రాక్టికల్ గా విద్యార్థులకు వివరించడం ద్వారా వారు త్వరగా అర్థం చేసుకుంటారు.ఉప సర్పంచ్ మాట్లాడుతూ భారత దేశానికి వెన్నెముక అయినటువంటి రైతుల గురించి , వ్యవసాయ కూలీల గురించి వ్యవసాయం గురించి వారి కష్టనష్టాల అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 5 రోజుల జైలు.. రూ.10 వేల జరిమానా




సిద్దిపేట ఆగస్ట్ 11(లోకల్ గైడ్): డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ వ్యక్తికి సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు 5 రోజుల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు.సిద్దిపేట ట్రాఫిక్ సీఐ చెట్టుక్రింది ముత్యం రాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా, కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామానికి చెందిన కడమంచి శ్రీనివాస్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతడిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా విచారణ అనంతరం న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల వాహనదారుల ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే రూ.10 వేల జరిమానాతో పాటు జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.5 వేల జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను అమలు పరచాలి




లోకల్ గైడ్ ఆగస్టు 11 మహబూబాబాద్ మార్పు రావాలి ప్రజా వ్యతిరేక బిజెపి పాలన పోవాలి కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను అమలు పరచాలి నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రజా వ్యతిరేక,తిరోగామ విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి పాలన పోవాలి,మార్పు రావాలి అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు సిపిఐ జాతీయ సమితి పిలుపులో కేంద్రంలోని బిజెపి కార్పొరేట్ అనుకూల పాలన నిరసిస్తూ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ను కురవి మండల కేంద్రంలో సుధాకర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ 100 రోజుల్లో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని, అధికారంలోకి వచ్చిన మోడీ పన్నెండు సంవత్సరాలైనా ధరలు ఆకాశాన్ని అంటాయని, ఎటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రగల్బాలు పలికి యువతకు మొండి చేయి చూపించారని, విద్యా,వైద్యం కార్పొరేట్ శక్తుల కబంధహస్తాలలో పెట్టి పేద మధ్య తరగతి ప్రజలను అధోగతి పాలు చేశారని, రైతాంగానికి మద్దతు ధర కల్పించక, వ్యవసాయ కూలీల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలు గా మార్చుకొని ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడానికి బెదిరింపులతో నాయకులను, పార్టీలను ప్రలోభ పరచుకుని అది కారాన్ని కాపాడుకోవడానికి నానా గడ్డి కరుస్తున్న మోడీ పాలనను మార్చాలని దేశంలో మార్పు తీసుకురావడానికి యువత రైతులు కార్మికులు ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు విభజన హామీలైన జాతీయ ప్రాజెక్టు,ఉక్కు పరిశ్రమ, కేంద్ర విద్యాసంస్థలు,ఏర్పాటు చేయకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర బిజెపి సవితి తల్లి ప్రేమకు నిదర్శనం అన్నారు ప్రజా చైతన్య యాత్ర కొరవి అయ్యగారి పెల్లి సూధనపల్లి కందికొండ కొత్తూరు నల్లెల్ల రాజోలు బలపాల గ్రామాలలో జరిగినది కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, గ్రామ కార్యదర్శి తురక రమేష్ బుడమ వెంకన్న, బుర్ర సమ్మయ్య, దొంతు రామ్మూర్తి, కన్నె వెంకన్న, బస్వ కొమరయ్య, పోలేపాక వెంకన్న, రవి బొల్లు వెంకన్న బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు చంద్రయ్య అనిల్ జన్ను ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## చేగూరులో కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..!

మళ్లీ మళ్లీ మరిగిస్తున్న నూనెపై ఆరోపణలు.. టిఫిన్ నాణ్యతపై కస్టమర్ల అసంతృప్తి

ఆయిల్ మార్చితే రూ.200.. వాడిన ఆయిల్ అయితే రూ.40" అంటూ నిర్వాహకుడి సమాధానం

హోటళ్లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని స్థానికుల డిమాండ్




లోకల్ గైడ్ తెలంగాణ /రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంరంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం చెగూరు గ్రామ శివారులో ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న చౌరస్తా కహానీ హోటల్లో టిఫిన్ నాణ్యతపై కస్టమర్లు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పూరీ, వడ, బొండా తదితర టిఫిన్ పదార్థాల తయారీలో ఉపయోగిస్తున్న నూనె నాణ్యతపై ఓ కస్టమర్ ప్రశ్నించగా, హోటల్ నిర్వాహకుడు ఇచ్చిన సమాధానం చర్చనీయాంశంగా మారింది.కస్టమర్ ప్రశ్నకు స్పందిస్తూ "ఆయిల్ చేంజ్ చేస్తే ప్లేట్ పూరీ రూ.200.. వాడిన ఆయిల్ అయితే రూ.40" అంటూ నిర్వాహకుడు చెప్పినట్లు సమాచారం. ఈ సమాధానంపై కస్టమర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యాఖ్యలపై హోటల్ నిర్వాహకుడి పూర్తి వివరణ తెలియాల్సి ఉంది.ఆహార నాణ్యతపై అనుమానాలుహోటళ్లలో వంట నూనెను పదేపదే వినియోగించడం వల్ల ఆహార నాణ్యతపై అనుమానాలు తలెత్తుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రయాణికులు, బాటసారులు ఎక్కువగా టిఫిన్ చేసే ప్రాంతాల్లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు.తక్కువ ధరకు టిఫిన్ అందించాలనే ఉద్దేశంతో ఆహార నాణ్యత విషయంలో రాజీ పడుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. వినియోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడం హోటల్ నిర్వాహకుల బాధ్యత అని స్థానికులు పేర్కొంటున్నారు.అధికారులు తనిఖీలు చేపట్టాలని డిమాండ్చెగూరు పరిసరాల్లోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వంట నూనె నాణ్యత, ఆహార పదార్థాల తయారీ విధానం, పరిశుభ్రత, నిల్వ విధానం తదితర అంశాలను పరిశీలించాలని కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత హోటళ్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుష్ఠు వ్యాధి నివరణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నోడల్ పర్సన్ లతో సమీక్ష సమావేశం



లోకల్ గైడ్ మహబూబాబాద్, ఆగస్ట్.11మహబూబాబాద్ జిల్లా కుష్ఠ వ్యాధి నివరణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నోడల్ పర్సన్ లతో సమీక్ష సమావేశం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ కుష్టు వ్యాధి రహిత మహబూబాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలని, జిల్లాలో గల కుష్టి వ్యాధిగ్రస్తులకు79 మందికి చికిత్స మరియు మందులు అందించడం జరుగుతుంది. కుష్టు వ్యాధి లక్షణాలు మొద్దు బారిన మచ్చ రాగి రంగులో ఉంటాయని, స్పర్శ లేకుండా ఉంటుందని, మచ్చ పైన వెంట్రుకలు రావడం, మచ్చ పైన చెమట రాకుండా ఉండడం, పొడిబారిన మచ్చ శరీరంపై ఈ లక్షణాలు గల మచ్చలు ఉన్నట్లయితే అనుమానితులుగా భావించి దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పరీక్ష కొరకై పంపించవలసిందిగా అవగాహన కల్పిస్తూ, ఉచితంగా మందులు అందజేయబడతాయని తెలియజేస్తూ, కుష్టు వ్యాధి రహిత జిల్లా చెయ్యాలని ఈ సందర్భంగా నోడల్ పర్సన్ లకు, సూపర్వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుష్టు వ్యాధి పోగ్రామ్ అధికారి డాక్టర్ అర్జున్ గారు, డీపీఎంవోలు సతీష్ రెడ్డి, వాలియా, డిప్యూటి డెమో రాజకుమార్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కుష్టు వ్యాధి నోడల్ పర్సన్లు పాల్గొన్నారు.

## రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గర్భిణిని కాపాడిన

యశోద హాస్పిటల్ వైద్యులు

కామారెడ్డి జిల్లా, ఆగస్టు 11 లోకల్ గైడ్ యశోద హాస్పిటల్ సోమాజిగూడ లోని వైద్య బృందం టీటీపీ అనే అరుదైన ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిజాంబాద్ కు చెందిన యువ గర్భిణీని విజయవంతంగా చికిత్స చేసి వైద్యులు ఆమె ప్రాణాలను కాపాడారు, క్లిష్ట పరిస్థితులలో ఆసుపత్రిలో చేరిన రోగిని ఏమిటాలాజి బృందం వెంటనే నిర్ధారించి ప్లాస్మా పేరేసిస్, స్టెరాయిడ్ తెరపిని ప్రారంభించారు ఇది టి టి పి కి అంతర్జాతీయంగా ఆమోదించబడిన బంగారు ప్రమాణ చికిత్సగా పేర్కొన్నారు. చికిత్సకు రోగి అద్భుతంగా స్పందించారు, ఆమె ప్లేట్ లెట్ కౌంట్ వేగంగా మెరుగుపడింది ఆరోగ్యం స్థిరపడింది ప్రస్తుతం గర్భం సురక్షితంగా కొనసాగుతోంది, తల్లి ,బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు.డా.జి. విక్రమ్ కుమార్, కన్సల్టెంట్ క్లినికల్ ఏమిటాలాజిస్ట్ ఁ బిఎంటి ఫిజీషియన్ యశోద హాస్పిటల్ సోమాజిగూడ మాట్లాడుతూ టిడిపి అనేది చాలా అరుదైన ప్రాణాంతకమైన వైద్య అత్యవసర పరిస్థితి చికిత్స ఆలస్యమైతే త్వరగా ప్రమాదకరంగా మారుతుంది గర్భధారణ సమయంలో తల్లి మరియు బిడ్డ ఇద్దరిని కాపాడటానికి త్వరగా నిర్ధారణ మరియు వెంటనే వైద్యం ప్రారంభించడం చాలా కీలకం ఈ కేసు సకాలంలో నిపుణుల జోక్యం మరియు బహుళ వివాదాల సమన్వయ సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది, ఈ విజయవంతమైన చికిత్స యశోద హాస్పిటల్ సోమాజిగూడ యొక్క అధునాతన డయాగ్నస్టిక్ సౌకర్యాలు, బహుళ విభాగాల సహకార సంరక్షణతో ఉన్న నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది, యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ గత మూడు దశాబ్దాలుగా నైపుణ్యమైన వైద్య సేవలను అందిస్తుంది హైదరాబాదులో సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్, హైటెక్ సిటీలో నాలుగు స్వతంత్ర హాస్పిటల్ ను 4000 పడకలతో అన్ని అంగులతో అరుదైన క్లిష్టమైన వైద్య చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి సీనియర్ మేనేజర్, యశోద హాస్పిటల్ సోమాజిగూడ దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

17 న పెద్దపల్లి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన

గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (లోకల్ గైడ్ )తారు రోడ్లుగా అభివృద్ధి ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఈనెల 17న రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కొత్త రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి సుల్తానాబాద్ పట్టణం మరియు మండలంలోని గర్రెపల్లి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూసుల్తానాబాద్, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లోని అనేక గ్రామాలను కలుపుతూ రూ.99 కోట్లతో గర్రెపల్లి నుండి పెగడపల్లి వరకు నిర్మించే తారు రోడ్డుకు మంత్రులచే గర్రెపల్లి గ్రామంలో శంకుస్థాపన చేయడంజరుగుతుందన్నారు. అనంతరం సుల్తానాబాద్ నుండి పెద్దపూర్ వరకు రూ.42 కోట్ల చే నిర్మించే రోడ్డుకు సుల్తానాబాద్ పట్టణంలో శంకుస్థాపన కార్యక్రమం, అనంతరం ఇక్కడే బహిరంగ సభ ఉంటుందన్నారు. కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి మండలాల్లో రోడ్ల అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, గంగారం నుండి పందిళ్ళ, కూనవరం చౌరస్తా నుండి ముత్తారం వరకు రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, సర్పంచులు, ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్
## పోగొట్టుకున్న వస్తువులను బాధితుడికి పోలీస్ అధికారులు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ ఆగస్టు 11తేదీ 11. 7. 2026 రోజు మంగంపేట గ్రామము, మల్దకల్ మండలం కి చెందిన కురువ వెన్నయ్య ం/శీ తిమ్మయ్య , వృత్తి గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్, సర్వే నిమిత్తం వారి గ్రామంలో నుండి గద్వాలకి బైక్ పై పోవుచుండగా మార్గమధ్యలో అమరవాయి బూడిదపాడు గ్రామాల మధ్యలో తన బ్యాగు పడిపోయింది, అట్టి బ్యాగులో అతని ఎ×మా మొబైల్ ఫోన్ (15,000) రూపాయలు మరియు సర్వే మిషన్ (50, 000) రూపాయలు ఉన్నాయని మల్దకల్ ఎస్సై శ్రీహరి గారికి దరఖాస్తు ఇవ్వగా ఎస్సై గారు దరఖాస్తు తీసుకొని కానిస్టేబుల్ విజయరాజు ద్వారా జజు×= జూతీశీ-ఖశ్రీ లో ఎంట్రీ చేసి ఈ రోజు మొబైల్ ఫోన్ మరియు సర్వే మిషన్ మొత్తము 65,000 రూపాయల విలువైన వస్తువులను బాధితుడికి అప్పగించడం జరిగింది.

## ఇథనాల్ ఫ్యాక్టరీల
## అనుమతులు రద్దు చేయాలి: అఖిలపక్ష నాయకులు



సిద్దిపేట ఆగస్ట్ 11(లోకల్ గైడ్): బెజ్జంకి మండలం గుగ్గిల్ల, పోతారం గ్రామాల శివార్లలో ఏర్పాటు చేసిన ఇథనాల్ ఫ్యాక్టరీల అనుమతులను వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఇథనాల్ ఫ్యాక్టరీల ఏర్పాటుతో పర్యావరణ కాలుష్యం, దుర్వాసన, నీటి కాలుష్యం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీల వల్ల స్థానిక ప్రజల జీవనానికి, పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి అనుమతులను రద్దు చేయాలని కోరారు.ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, డీఎస్పీ పార్టీ మండల ఇన్‌చార్జి లింగాల సురేష్, సీపీఐ నాయకులు బోనగిరి రూపేష్, బీఎస్పీ నాయకులు నిషాని సురేష్ తదితర అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## ప్రియాంక తల్లిదండ్రులను
## పరామర్శించిన- డికె.స్నిగ్ధ రెడ్డి
## నిందితులను కఠినంగా శిక్షించాలి..



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 11జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని ఏక్లాస్ పురం గ్రామంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో మద్యం మత్తులో కొందరు యువకులు కార్ తో నిర్లక్ష్యంగా ఢీకొట్టడంతో గాయలపాలై వారం రోజులపాటు మృత్యువుతో పోరాడి మరణించిన పీజీ మెడికో విద్యార్థిని డాక్టర్ కనికే ప్రియాంక కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ కుమార్తె డికె.స్నిగ్ధ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రరెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ అక్కల రమాదేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ రెడ్డి,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత గౌడ్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న ,మహిళ మోర్చా భారతి మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ, తదితరులు హాజరయ్యారు..

## విద్యార్థుల చేతుల్లో తెలంగాణ సంప్రదాయ వైభవం
## కింగ్‌స్టన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఘనంగా బోనాల వేడుకలు



పొన్నాల, ఆగస్టు 11(లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా పొన్నాలలోని కింగ్‌స్టన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, విలువలను ప్రతిబింబించేలా బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని పరిచయం చేసి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి బోనాలను తీసుకువచ్చారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులే స్వయంగా బోనాలను తయారు చేసి సంప్రదాయబద్ధంగా అలంకరించారు. అనంతరం మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడంతో కళాశాల ప్రాంగణం భక్తి, ఉత్సాహంతో సందడిగా మారింది.కింగ్‌స్టన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో మైసమ్మ అమ్మవారిని ప్రతిష్ఠించి గత 25 సంవత్సరాలుగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏడాది బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవాన్ని పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు.సంస్కృతి--విలువలకు టీచర్ ఎడ్యుకేషన్‌లో ప్రాధాన్యం ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనంత రెడ్డి మాట్లాడుతూ.. సంప్రదాయాలను తెలుసుకున్న ఉపాధ్యాయులే విలువలతో కూడిన విద్యను అందించగలరని అన్నారు. కాబోయే ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, మానవీయ విలువలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. బోనాల వంటి తెలంగాణ పండుగలను విద్యా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించడం ద్వారా విద్యార్థులు సంప్రదాయాలను స్వయంగా అనుభవించి, వాటి గొప్పతనాన్ని భావి తరాలకు పరిచయం చేసే అవకాశం కలుగుతుందని తెలిపారు."మన సంస్కృతి--మన సంప్రదాయం--మన బాధ్యత" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనంత రెడ్డి, సీనియర్ అధ్యాపకులు జైపాల్ రెడ్డి, మహేందర్, మనోహర్, నగేష్, శ్రీనివాస్ రెడ్డి, లైబ్రేరియన్ విజయ, అటెండర్ హేమలత, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆర్‌పీఐ (అథ్వాలే) అడ్‌హాక్ కమిటీ ఏర్పాటురాష్ట్రవ్యాప్తంగా
## పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం.. సామాజిక న్యాయం, బలహీన వర్గాల సాధికారతకు

**రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ మహిళా ఇంచార్జ్**

**సీమా అథ్వాలే ని మర్యాదపూర్వకంగా కలిసిన**

**మాదిగ హక్కుల దండోరా మహిళా అధ్యక్షురాలు రోజా రాణి**



కుత్బుల్లాపూర్ ఆగస్టు 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథ్వాలే) తెలంగాణ రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర స్థాయి తాత్కాలిక (అడ్‌హాక్) కమిటీని ఏర్పాటు చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షులు, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ గౌరవ కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథ్వాలే మార్గదర్శకత్వం, ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రానికి నూతన అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం, జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలను చేపట్టడం తదితర అంశాలపై కొత్త కమిటీ ప్రధానంగా దృష్టి సారించనుంది. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాల హక్కులు, బలహీన వర్గాల సాధికారత వంటి అంశాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.తొమ్మిది మందితో అడ్‌హాక్ కమిటీరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథ్వాలే) తెలంగాణ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీలో మొత్తం తొమ్మిది మందికి స్థానం కల్పించారు. రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, భవిష్యత్‌లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణను ముందుకు తీసుకెళ్లడం ఈ కమిటీ ప్రధాన బాధ్యతగా ఉండనుంది.తెలంగాణ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా: బైగల నాగేశ్వరరావు,కొంపల్లి ప్రభుదాస్, పెరం శివ నాగేశ్వర్ రావు, ఇరేని శ్రావణ్ కుమార్, గొల్లపల్లి నాగరాజ్, రత్న ప్రసాద్, ఎర్మాల శివరాజ్, గోరక్ సింగ్, రోజా రాణి,లను నియమించినట్లు పార్టీ ప్రకటించింది.సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టితెలంగాణ రాష్ట్రంలో పార్టీకి బలమైన సంస్థాగత పునాది ఏర్పాటు చేయడమే అడ్‌హాక్ కమిటీ ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు నియోజకవర్గాలు, మండలాలు, పట్టణాలు, గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయనున్నారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై పార్టీ తరఫున స్పందించడం, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, అవసరమైన సందర్భాల్లో ప్రజా ఉద్యమాలను చేపట్టడం వంటి కార్యక్రమాలను చేపట్టేందుకు కమిటీ ప్రణాళిక రూపొందించనుంది.సామాజిక న్యాయమే ప్రధాన ఎజెండారిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథ్వాలే) సిద్ధాంతాలకు అనుగుణంగా తెలంగాణలో సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, పేదలు, అణగారిన ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, సామాజిక సమానత్వం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయనున్నాయి. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడంతో పాటు మహిళలకు రాజకీయ, సామాజిక రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా కార్యాచరణ చేపట్టాలని కమిటీ భావిస్తోంది.కార్యకర్తలకు దిశానిర్దేశంనూతన అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుతో తెలంగాణలో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కమిటీ నిర్ణయించినట్లు సమాచారం.జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించడం, పార్టీ కార్యకర్తలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయడం, ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం, సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను దశలవారీగా చేపట్టే అవకాశం ఉంది.రాజ్యాంగ పరిరక్షణకు కృషిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే పార్టీ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని నాయకులు పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం, సామాజిక న్యాయం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణలో పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పటిష్టమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు నూతన అడ్‌హాక్ కమిటీ సమష్టిగా పనిచేయనుంది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న వర్గాలను కలుపుకొని విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించనున్నారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు సమిష్టి కృషిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన సామాజిక సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం మార్గంలో పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ కృషి చేయనుందని నాయకులు తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు లభించేలా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించి, ప్రజల సమస్యలకు అండగా నిలిచే రాజకీయ వేదికగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథ్వాలే)ను బలోపేతం చేయడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీకి మరింత విస్తృతమైన ప్రజా మద్దతు లభించేలా క్షేత్రస్థాయిలో సమష్టిగా పనిచేస్తామని వారు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో ప్రతి అంశంపై
## చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**బాధితులకు పరిహారం విడుదలలో జాప్యం చేయొద్దు**

**సివిల్ రైట్స్ డేలో అట్రాసిటీ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి**

**కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల ఫాలో అప్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశం**






ఖమ్మం, ఆగస్టు-11: లోకల్ గైడ్:ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేశారు.ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతి మండలంలో కనీసం 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ గుర్తింపు కార్డులు కేవలం సభ్యుల గుర్తింపు కోసం మాత్రమేనని, ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రాధాన్యత కల్పించేందుకు కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు.మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమకు తెలిసిన ఎవరైనా మాదకద్రవ్యాల వంటి కొత్త అలవాట్లకు గురైతే అధికారులకు సమాచారం అందించాలని, వారికి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ కమిషన్ పాఠశాలలను సందర్శించి చేసిన సిఫార్సులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు అవసరమైన సిఫార్సులు, నివేదికలను అందించాలని సూచించారు. పేదలు, అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే అర్హులైన బాధితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీసుల విచారణ పూర్తై నివేదిక అందిన తర్వాత ఏ ఫైలును పెండింగ్‌లో ఉంచరాదని, పరిహారం ఫైళ్లను ప్రాధాన్యత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద నమోదైన అన్ని కేసుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కోర్టుల్లో ఉన్న అన్ని కేసులను సమర్థవంతంగా ఫాలోఅప్ చేయాలని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సిపి సునీల్ దత్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద 62 ఫిర్యాదులు అందాయని తెలిపారు. విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలాయని, 53 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాలో 101 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బీఏఎస్ పథకాన్ని విస్తరించినందుకు జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి ముజాహిద్, డిఆర్డిఓ శ్రీరామ్, డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డి.డబ్ల్యు.ఓ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, సంబంధిత కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష మంది తో సంగారెడ్డి లో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి సీఎం బహిరంగ సభ ఏర్పాట్లపై సెక్రటేరియట్ లో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్ష**

**సమీక్ష సమావేశం లో పాల్గొన్న సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి**




లోకల్ గైడ్ /సంగారెడ్డి :ఈనెల 15న సంగారెడ్డిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లపై సచివాలయంలోని తన ఛాంబర్‌లో నీటిపారుదల, పౌర సరఫరా శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు.ఈ సందర్భంగా సభకు భారీ జన సమీకరణ, వేదిక ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డికి చేరుకుంటారని, సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డి లో ఉంటారని నేతలు వెల్లడించారు. సీఎం సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని, జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్, జగ్గారెడ్డి అధికారులకు సూచించారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుండి నియోజకవర్గానికి ఒకరు చొప్పున, మొత్తం పది మంది లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికపైనే స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని మంత్రి తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సూచించారు. సుమారు లక్ష మంది జనంతో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## సిద్దిపేట జిల్లాలో 8 బస్తీ దవాఖానాలకు
## వైద్యుల నియామకం:జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకానికి ఆగస్టు 17న ఇంటర్వ్యూ**



సిద్దిపేట, ఆగస్టు 11(లోకల్ గైడ్): కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ (చీఎవీ) కార్యక్రమం కింద సిద్దిపేట జిల్లాలోని 8 బస్తీ దవాఖానాల్లో వైద్యుల నియామకానికి ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని 2దీఎఖ కేసీఆర్ నగర్ సిద్దిపేట, =ణూ కార్యాలయం--=ఉదీ సిద్దిపేట, ఇందిరమ్మ కాలనీ సిద్దిపేట, కాలకుంట్ల కాలనీ వెజిటేబుల్ మార్కెట్ సిద్దిపేట, =ఔ= కాలనీ 2దీఎఖ గజ్వేల్, ఓల్డ్ ఏడీ అగ్రికల్చర్ ఆఫీస్ ఆరేపల్లి హుస్నాబాద్, కమ్యూనిటీ హాల్ పెద్దమ్మగడ్డ చేర్యాల, ుు= నగర్ సిద్దిపేట బస్తీ దవాఖానాల్లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 8 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.అభ్యర్థులు వీదీదీూ సర్టిఫికెట్‌తో పాటు తెలంగాణ ప్రభుత్వ వైద్య మండలిలో రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ నియామకానికి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ అసలైన ధ్రువీకరణ పత్రాలతో ఆగస్టు 17, 2026న ఉదయం 11 గంటలకు సిద్దిపేటలోని ×ణూజ, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ముఖాముఖికి హాజరు కావాలని సూచించారు.నియామకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# జగ్గారెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారు

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్రాహుల్ గాంధీ కాదు కదా... స్వయంగా సోనియా గాంధీ వచ్చి ప్రచారం చేసిన జగ్గారెడ్డి సంగారెడ్డిలో గెలవడు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మీడియా సమావేశం.



లోకల్ గైడ్ /సంగారెడ్డి: జగ్గారెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని, అబద్ధాలు చెప్పడంలో ఆయనకు ఆస్కార్ అవార్డు ఇచ్చినా తక్కువేనని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పదేళ్ల క్రితం జరిగిన ఓ సమావేశం గురించి ఇప్పటికీ పదేపదే చెప్పుకోవడం జగ్గారెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని చింత ప్రభాకర్ అన్నారు. "చచ్చిన బర్రె పది తూముల పాలు ఇచ్చినట్లు గతంలో జరిగిన విషయాలను పదేపదే చెప్పుకోవడం మానుకోవాలి" అని విమర్శించారు.రాహుల్ గాంధీ సభ కోసం రూ.6.5 కోట్లు అప్పు తెచ్చానని జగ్గారెడ్డి చెబుతున్నారని, తాను ఎన్ని కోట్లు అప్పులు తెచ్చానన్నది సంగారెడ్డి ప్రజలకు ఎందుకు సంబంధమని ప్రశ్నించారు. పార్టీ పెద్దల మెప్పు పొందేందుకే అప్పుల కథలు చెబుతున్నారని ఆరోపించారు.ముఖ్యమంత్రి సంగారెడ్డికి వచ్చిన సమయంలో ప్రభుత్వ హోదా లేని జగ్గారెడ్డికి, ఆయన భార్యకు సీఎం వేదికపై చోటు దక్కకపోవడంతో ఏర్పడిన అసంతృప్తిని హరీష్ రావుపై విమర్శల రూపంలో వ్యక్తం చేస్తున్నారని చింత ప్రభాకర్ అన్నారు.పాస్‌పోర్ట్ కేసుపై చింత ప్రభాకర్ వ్యాఖ్యలు పాస్‌పోర్ట్ బ్రోకర్ కేసులో హరీష్ రావుకు ఎలాంటి సంబంధం లేదని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. మానవ అక్రమ రవాణా కేసు దర్యాప్తులో ఆధారాలు లభించడంతో చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే కేసు నమోదైందని పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలను ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేయవద్దని జగ్గారెడ్డికి సూచించారు.సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా జగ్గారెడ్డి ఉన్న సమయంలో అవినీతి జరిగిందని, పలువురు అధికారులు సస్పెండ్ అయ్యారని, కొందరు జైలుకు వెళ్లారని చింత ప్రభాకర్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో తన నిజాయితీ, పోలీసుల విచారణ గురించి జగ్గారెడ్డి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.సంగారెడ్డి మెడికల్ కాలేజీ విషయంలో కూడా జగ్గారెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని చింత ప్రభాకర్ విమర్శించారులి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తాను ఫైల్ పెట్టానని జగ్గారెడ్డి చెబుతున్నారని, అలాంటప్పుడు అప్పుడే ఎందుకు మెడికల్ కాలేజీ తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు.2018 ఎన్నికల ప్రచార సభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు, మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ మంజూరై, ప్రారంభమైందని చింత ప్రభాకర్ తెలిపారు. కళ్లముందు ఉన్న అభివృద్ధిని కూడా తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తే ప్రజలు నవ్వుకుంటారని అన్నారు.తెలంగాణ ఉద్యమంపై తీవ్ర విమర్శలుతెలంగాణ ఉద్యమ సమయంలో జగ్గారెడ్డి వైఖరిని కూడా చింత ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో సమైక్యవాదానికి మద్దతుగా నిలిచిన వ్యక్తి ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్, హరీష్ రావు తెలంగాణ కోసం పోరాడుతుంటే జగ్గారెడ్డి అందుకు భిన్నంగా వ్యవహరించారని ఆరోపించారు.2018లో కేసు నేపథ్యంలో జైలు నుంచి వచ్చిన తర్వాత ప్రజలను కలిసి క్షమాపణలు కోరుతూ తిరిగారని, ప్రజలు జాలితో అవకాశం ఇచ్చారని చింత ప్రభాకర్ అన్నారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సంగారెడ్డి అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు.తాను 2018లో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ సేవ చేశానని, కేసీఆర్, హరీష్ రావు సహకారంతో సంగారెడ్డిలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉన్నానన్నారు.2023 ఎన్నికల్లో ప్రజలు జగ్గారెడ్డి రాజకీయాలను తిరస్కరించి తనకు అవకాశం ఇచ్చారని చింత ప్రభాకర్ అన్నారు. రాబోయే ఐదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. చిల్లర రాజకీయాలు, ప్రతీకార రాజకీయాలు తమకు అవసరం లేదన్నారు. "సంగారెడ్డిలో జగ్గారెడ్డి గెలవడం అసాధ్యం"జగ్గారెడ్డి ఎన్ని హామీలు ఇచ్చారో చెప్పడానికి మాటలు, రోజులు సరిపోవని చింత ప్రభాకర్ విమర్శించారు. రాహుల్ గాంధీ కాదు కదా, స్వయంగా సోనియా గాంధీ వచ్చి ప్రచారం చేసినా సంగారెడ్డి ప్రజలు జగ్గారెడ్డిని నమ్మే పరిస్థితిలో లేరని వ్యాఖ్యానించారు.సంగారెడ్డి గడ్డపై ఎన్ని రకాల రాజకీయ కార్యక్రమాలు చేసినా తిరిగి గెలిచే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకుని సంగారెడ్డి అభివృద్ధిపై చర్చకు రావాలని జగ్గారెడ్డికి సవాల్ విసిరారు. పదవుల కోసం అవాకులు, చెవాకులు పేలడం మానుకోవాలని హితవు పలికారు.కాసాల బుచ్చిరెడ్డి ఘాటు వ్యాఖ్యలుఈ సమావేశంలో కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలవకముందు జగ్గారెడ్డి అనేక హామీలు ఇచ్చారని విమర్శించారు. గల్లీకో ఏటీఎం పెడతానంటూ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత "మా ప్రభుత్వం లేదు" అని చెప్పారని ఆరోపించారు.అధికారం లేని సమయంలో మెడికల్ కాలేజీ తానే తీసుకొచ్చానని చెప్పడం జగ్గారెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ప్రజలను ఇతర అంశాల వైపు మళ్లించడం తప్ప సంగారెడ్డి అభివృద్ధి కోసం జగ్గారెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు.హరీష్ రావుపై మాట్లాడే ముందు గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయనను కలిసిన విషయాన్ని జగ్గారెడ్డి గుర్తు చేసుకోవాలని బుచ్చిరెడ్డి అన్నారు. చిల్లర రాజకీయాలు మానుకుని సంగారెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, కౌన్సిలర్ లు పొన్న రాజేందర్ రెడ్డి , లాడే మల్లేశం, జాఫర్, నాయకులు

విష్ణు, కసిని శ్రీకాంత్, లాడే బాలు, అజీమ్ గోవర్ధన్ రెడ్డి వాజిద్ దిలీప్ సంగమేశ్ అఖిల్ తదితరులు ఉన్నారు.

# దువ్వూరి పానశాల కవితా రామణీయకత

తెలుగు నాట ఒక తోటలో (వేనాడు రామచంద్రారెడ్డి గారిది) కూర్చుని పారశీక కవి శేఖరుడైన ఉమర్ ఖయ్యాం రచించిన రుబాయిలను తెలుగులోకి పద్యానువాదం చేసిన కవికోకిల, కృషీవలుడు దువ్వూరి రామిరెడ్డి గారు. నెల్లూరు జిల్లా గూడూరులో 1895 నవంబర్ 9న జన్మించి పండితుల చేత "సింహపురిసిరి" అనిపించుకున్నవారు. యవ్వనారంభములోనే ఎన్నో కావ్యాలు రాసిన దువ్వూరి రామిరెడ్డి గారు ఉమర్ ఖయ్యాం రుబాయతులను అనువదించడానికి కారణం లేకపోలేదు. 1925 సంవత్సరం రామిరెడ్డి జీవితంలో తీవ్ర విషాదాన్ని నింపింది.భార్య శేషమ్మ వియోగం, మరుసటి సంవత్సరం కూతురు కుముదమ్మ మరణం తనను కుంగదీసినప్పుడు కాళిదాసు మేఘసందేశం, ఉమర్ ఖయ్యాం రుబాయీలే తనను పునరుజ్జీవింపజేశాయని స్వయంగా తానే చెప్పుకున్నాడంటే ఖయ్యాం తనను ఎంతగా ప్రభావితం చేశాడో అర్థం చేసుకోవచ్చు.1924 నుంచే పారశీక కవితాధ్యయనం చేస్తున్న తనను ఈ విషాద సంఘటన ఉమర్ ఖయ్యాంకు రుబాయీలకు మరింత దగ్గర చేసింది. పారశీక కవితా ప్రాభవాన్ని తెలుగు వారికి అందించాలనే కాంక్షను రెట్టింపు చేసింది. రామిరెడ్డి కేవలం ఉమర్ ఖయ్యాం రచించిన రుబాయిలను తెలుగులోకి అనువదించడానికే పారశీక భాషను నేర్చుకున్నాడంటే కవిత్వం పట్ల ఆయనకున్న నిబద్ధత ఏమిటో అర్థమవుతుంది. అనువాద విధానంలో తిక్కన, శ్రీనాథుడు అనుసరించిన స్వాతంత్ర్యాన్ని తాను అనుసరించినా అది మూలం కంటే భిన్నంగా ఉండదని చెప్పాడు. పారసీక జాతీయాలలో ప్రకటించిన భావం తెలుగులో కూడా స్ఫురించాలని అవసరమైన చోట మార్పులను, రసపోషణకు కావలసిన కూర్పులను చేశాడు.తన వద్దగల 692 రుబాయీలను 108 వృత్తాలు ,17 తేటగీతులతో మొత్తం 125 పద్యాలలో తెనిగించారు.ఉమర్ ఖయ్యాం రుబాయత్ లను అనువదించడంలో రామిరెడ్డి గారు ఒక పద్ధతిని అవలంబించారు. ఒకే విధమైన రుబాయీలను కొన్నింటిని వేరుచేసి వాటిలో మనోహరాలైన ఒకటి రెండింటిని మాత్రమే గ్రహించాడు. మరికొన్ని వాటిలో ఒక పాదం మాత్రమే కొత్త భావాన్ని వెల్లడించి తక్కిన పాదాలు చర్వితచర్వణంగా ఉన్న సందర్భంలో రెండు మూడు రుబాయీలను కలిపి ఒక పద్యంగా రాశాడు. అట్లా రాసినవి సుమారు ఐదారు పద్యాలు మాత్రమే ఉన్నాయి.కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిన్ బొందరే...... అనే పోతన భాగవత పద్యాన్ని గుర్తుకుతెచ్చే పద్యమొకటి ఉమర్ ఖయ్యాం రుబాయికి రమణీయమైన పద్యానువాదమై రాజిల్లింది. పానశాలలో పురుడుపోసుకుని ప్రజల నాల్కలపై పరిఢవిల్లింది.అంతములేని యీ భువనమంత పురాతనపాంథశాల; విశ్రాంతిగృహంబు; నందు నిరుసంజలు రంగులవాకిళుల్; ధరా క్రాంతులు పాదుషాలు బహరామ్ జమిషీడులు వేనవేలుగ్గగొంతసుఖించి పోయిరెటకో పెరవారికిఁ జోటొసంగుచున్. ఈ ప్రపంచం ఒక సత్రం. అందు పూర్వ సంధ్య, అపర సంధ్య అనేవి రెండు వాకిళ్లు. వేలకొలది రాజులు ఈ సత్రంలో కొంతకాలం సుఖాలను పొంది ఇతరులకు అవకాశం ఇస్తూ ఎక్కడికో వెళ్లిపోయారని ఇందులోని భావం. ఈ భూమి మీద శాశ్వతంగా ఉండే వాళ్ళు ఎవరూ లేరు. అందువలన ఉన్న కొద్ది కాలం వివాదాలు లేకుండా స్నేహంగా జీవించాలి అన్నది ఈ పద్యం మనకు ఇచ్చే హితోపదేశం. ఎంత చక్కటి జీవిత సత్యం. హృద్యమైన ఈ పద్యంలో అస్థిరమైన మానవ జీవితం దాగి ఉంది. ఇందులోని ఉపమానం అనుపమానం. పద్యం నడక అత్యంత మనోహరం. సారాంశం వేదాంతం. ఇటువంటి పద్యం ఒక్కటి చాలు మనిషి కళ్ళు తెరిపించడానికి. అహంకారమనే మత్తును దించడానికి.నాకు భూమిపైకి రాకపోకల విషయంలో ఏమాత్రం స్వేచ్ఛ ఉన్నా వచ్చేవాడిని కాదు. వస్తే పోయేవాడివి కాదు. కుట్రలు కుతంత్రాలు గల్గిన మనుషులుండే ఈ పాడునేల మీద నా ఉనికి ఉండడమే నాకిష్టం లేదని వాపోయిన పద్యమిది.ఖయ్యాం సమకాలీనులైన మత చాందసవాదులు ఆయనను ఎంత బాధ పెట్టి ఉంటారో ఈ పద్యం ద్వారా తెలుసుకోవచ్చు. తనను వ్యతిరేకించిన వారిని తానూ వ్యతిరేకిస్తే ఏం బాగుంటుంది. తాను కవి కదా! అందుకే నేలను నిరసించాడు. అదే విషయాన్ని రామిరెడ్డి ఎంత రమణీయంగా అనువదించాడో చూడండి.ఇలకు రాకపోకల నాకు స్వేచ్ఛయున్న రాకయుందును; వచ్చినఁ బోకయుందు; వీలుపడునేని యీ పాడునేలయందు ఉనికి పుట్టువు చావు లేకున్న మేలు.ఉమర్ ఖయ్యాం వీధిలో సంచరిస్తున్నప్పుడు చూసిన ఒక దృశ్యం రుబాయిగా రూపాంతరం చెందిన సందర్భమిది. కుమ్మరి వాడు మట్టి ముద్దను తొక్కుతున్న దృశ్యాన్ని చూసి మట్టితో సున్నితంగా మందలించిన సన్నివేశాన్ని ఎంత సరళ సుందరంగా, పరమ రమణీయంగా రామిరెడ్డి అనువదించాడో మీరే చూడండి.నిన్నటిరోజు కుమ్మరిని న్గంగన్నఁగొంటి బజారువీథిలో మన్నొక ముద్దజేసి మడమం జెడఁద్రొక్కుచు నుండ, వానితోదిన్నగ మందలించె నది దీనత "మెల్లగ నల్ల' ద్రొక్కు మోయన్న, యెఱుంగవే నను? నొకప్పుడు నీవలె నందగ్నఁడనే!"నిరాకారుడైన భగవంతునివలె నిరాకారమైన మట్టి కూడా అందమైనదనే భావనను స్ఫురింపజేసిన పద్యరాజమిది. ఆలోచించి చూస్తే నిజమే అనిపిస్తుంది. అంతే కదా! మరి. భగవంతుని సృష్టిలో ప్రతిదీ అందమైనదే. కాకపోతే అది చూసే కళ్ళను బట్టి ఉంటుందంతే.మరణం అంటే నాకు కించిత్తు కూడా భయం లేదు. నా భయం అంతా ప్రాణాలను మోయడంలోనే ఉంది అంటాడు. ఎందుకంటే ఆ ప్రాణాన్ని దేవుని దగ్గర వడ్డీకి బేరమాడి తెచ్చుకున్నాను. ఒకవేళ హఠాత్తుగా ఆ అప్పు తీర్చమని నా తలుపు తడితే అప్పటికప్పుడు బంగారు మాడల సంచులు ఆయన ముందు కుమ్మరిస్తానంటాడు ఉమర్ ఖయ్యాం . అప్పుడు ఆ భగవంతుడు అయినా ప్రాణాన్ని తీసుకుపోవడానికి ఆలోచించవలసిందే అనే మూలంలోని భావాన్ని రామిరెడ్డి ఎంత ముగ్ధమనోహరంగా అనువాదం చేశాడో చూడండి.మరణభయంబు నాకు నణుమాత్రములేదు; మదీయ జీవ సంభరణభయంబె' మిక్కుటము; ప్రాణము దైవము నొద్ద వడ్డి బేహరమున" కప్పుగొంటి; ఋణమంతయు నిమ్మని తల్పు దట్టినఁసరసర హేమనిష్కముల సంచులు ముందఱ విప్పిపోసేదన్ఇలా రసవంతమైన ఉమర్ ఖయ్యాం రుబాయత్ లను సరళ సుందరంగా, సద్రసబంధురంగా, భావస్ఫోరకంగా అనువదించిన దువ్వూరి రామిరెడ్డి పానశాల ఒకవిధంగా పారసీక కవితా రసామృత పాన మహత్తేమిటో తెలుగు వారికి రుచి చూపించినట్లయింది. అది తెలుగువారి హృదయం మీద చెరగని ముద్ర వేసింది.



వ్యాసకర్త:
కె.మల్లేశంతెలుగు అధ్యాపకులు 9160396596

# కలం సేవకు.. వృద్ధాప్యంలో భరోసా ఏది?

## 60 ఏళ్లు దాటిన ప్రతి జర్నలిస్టుకు పెన్షన్ ఇవ్వాలి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి

ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం. అధికారంలో ఉన్న ప్రభుత్వాల విధానాలను ప్రజలకు చేరవేయడం.. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం.. పాలనలో లోపాలను ఎత్తిచూపడం.. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం వంటి బాధ్యతలను పాత్రికేయులు నిరంతరం నిర్వర్తిస్తున్నారు. కానీ జీవితాంతం కలం సేవ చేసిన జర్నలిస్టుల వృద్ధాప్య జీవితానికి మాత్రం సరైన ఆర్థిక భరోసా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. 60 ఏళ్లు దాటిన ప్రతి అర్హత కలిగిన జర్నలిస్టుకు వృద్ధాప్య పెన్షన్ అందించే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనే డిమాండ్ ఊపందుకుంటోంది.

### యవ్వనమంతా వృత్తికే.. వృద్ధాప్యంలో వెతలు...

జర్నలిజం వృత్తిలోకి అడుగుపెట్టిన నాటి నుంచి అనేక మంది పాత్రికేయులు ఆర్థికపరమైన ఒడిదుడుకులు, వృత్తిపరమైన ఒత్తిళ్లు, సామాజిక సవాళ్లను ఎదుర్కొంటూనే ప్రజల కోసం పనిచేస్తున్నారు. వార్త కోసం రాత్రింబవళ్లు తిరగడం.. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ప్రజా ఆందోళనలు, ఎన్నికలు వంటి సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించడం పాత్రికేయ వృత్తిలో భాగమైంది.ఇంతకాలం సమాజం కోసం పనిచేసిన జర్నలిస్టులు వృద్ధాప్యంలోకి వచ్చిన తర్వాత ఆదాయం తగ్గిపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలు భారంగా మారుతున్నాయి. వృత్తి జీవితంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు పరిచయం చేసిన జర్నలిస్టులే.. వృద్ధాప్యంలో ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరం.

### పెన్షన్లలో జర్నలిస్టులకు ఎందుకు చోటు లేదు?

సమాజంలోని వివిధ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు అనేక పింఛను పథకాలను అమలు చేస్తున్నాయి. అర్హత ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. అదే తరహాలో సుదీర్ఘకాలం జర్నలిజం వృత్తిలో కొనసాగిన వృద్ధ పాత్రికేయులకు కూడా ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ఎందుకు అమలు చేయకూడదన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.జర్నలిస్టులకు ఇచ్చే పెన్షన్‌ను కేవలం సంక్షేమ పథకంగా చూడకుండా ప్రజాస్వామ్య వ్యవస్థకు వారు అందించిన సేవలకు గుర్తింపుగా పరిగణించాల్సిన అవసరం ఉంది.

### 60 ఏళ్లు దాటితే కనీస భరోసా...

జర్నలిజం రంగంలో కనీసం 20, 25 లేదా 30 సంవత్సరాలు సేవలందించిన వారిని గుర్తించి.. 60 ఏళ్లు దాటిన తర్వాత నెలవారీ గౌరవ పెన్షన్ అందించే విధానాన్ని ప్రభుత్వం రూపొందించవచ్చు. అక్రిడిటేషన్, వృత్తి అనుభవం, సంస్థలో పనిచేసిన కాలం, ప్రచురితమైన వార్తా కథనాలు తదితర పారదర్శక ప్రమాణాల ఆధారంగా అర్హులను గుర్తించే అవకాశం ఉంది.దీనివల్ల నిజంగా జర్నలిజానికి జీవితాన్ని అంకితం చేసిన వారికి మాత్రమే ప్రయోజనం అందుతుంది. అనర్హులకు అవకాశం లేకుండా ప్రత్యేక పరిశీలనా వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు.

### కేంద్రం కూడా ముందుకు రావాలి...

జర్నలిస్టుల వృద్ధాప్య భద్రత రాష్ట్ర ప్రభుత్వాలకే పరిమితం కాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ స్థాయిలో ప్రత్యేక విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది. దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలం సేవలందించిన వృద్ధ జర్నలిస్టులకు కనీస ఆర్థిక భరోసా కల్పించేలా కేంద్ర పథకాన్ని తీసుకురావాలి.రాష్ట్రాలు తమ పరిధిలో అదనపు సహాయం అందించేలా సమగ్ర విధానాన్ని రూపొందిస్తే దేశవ్యాప్తంగా జర్నలిస్టుల వృద్ధాప్య భద్రతకు బలమైన వ్యవస్థ ఏర్పడుతుంది.

### కలం బలానికి.. ప్రభుత్వ అండ...

**జర్నలిస్టు తన కలంతో ప్రజల సమస్యలను ప్రశ్నిస్తాడు. ప్రజల తరఫున అధికారాన్ని నిలదీస్తాడు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తాడు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తాడు. ఎన్నికల సమయంలో ఓటర్లకు సమాచారం అందిస్తాడు. విపత్తుల సమయంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను ప్రపంచానికి తెలియజేస్తాడు. అలాంటి వృత్తికి జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి వృద్ధాప్యంలో ఒంటరిగా ఆర్థిక ఇబ్బందులు పడకుండా చూడటం ప్రభుత్వాల బాధ్యత. జర్నలిస్టుల సంక్షేమం అంటే కేవలం ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, వైద్య సదుపాయాలకే పరిమితం కాకూడదు. వృద్ధాప్య భద్రత కూడా అందులో కీలక భాగం కావాలి.**

### ఇది దయ కాదు.. సేవకు గుర్తింపు...

**60 ఏళ్లు దాటిన జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలనే డిమాండ్ ప్రభుత్వాన్ని కోరే దయాధర్మం కాదు. దశాబ్దాల పాటు ప్రజాస్వామ్యానికి, సమాజానికి, ప్రజలకు వారు చేసిన సేవకు ఇచ్చే గౌరవం. కలం పట్టిన చేతులకు వృద్ధాప్యంలో చేయూత అందితేనే జర్నలిస్టుల సంక్షేమం సంపూర్ణమవుతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక విధానాన్ని రూపొందించి, సుదీర్ఘకాలం జర్నలిజంలో పనిచేసిన 60 ఏళ్లు పైబడిన అర్హులైన పాత్రికేయులకు నెలవారీ పెన్షన్ అందించేందుకు చర్యలు చేపట్టాలి. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే దిశగా జాతీయ స్థాయి పథకాన్ని తీసుకురావాలి. జీవితాంతం సమాజం కోసం వార్తలు రాసిన జర్నలిస్టుల వృద్ధాప్య కథ మాత్రం కన్నీటితో ముగియకుండా.. ప్రభుత్వ భరోసాతో సాగాలి.**



డాక్టర్ సయ్యద్ ఇక్రాముల్లా
హుస్సైనీ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
సెల్: 9849073143

## చింతా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఫైర్

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? చింతా కు సవాల్



లోకల్ గైడ్/ సంగారెడ్డి : సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. జగ్గారెడ్డిపై విమర్శలు చేస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. తాము చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు సవాల్ విసిరారు. 2017లో సంగారెడ్డిలో రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడంతో కేసీఆర్, హరీష్ రావులు జగ్గారెడ్డిపై కక్ష పెంచుకున్నారని ఆయన చేసిన వ్యాఖ్యలకు చింతా ప్రభాకర్ కౌ ఇచ్చిన కౌంటర్ పై కాంగ్రెస్ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతా ప్రభాకర్ కుటుంబానికి సంబంధించిన భూముల వ్యవహారంపై ప్రశ్నలు లేవనెత్తారు. సీలింగ్ భూమి రిజిస్ట్రేషన్, దళితుల భూములు, సదాశివపేటలో రోడ్ల కబ్జా, మాలకుంట కబ్జా తదితర అంశాలపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో మహిళా కౌన్సిలర్ల పట్ల వ్యవహరించిన తీరుపైనా ప్రశ్నించారు.సదాశివపేటలో ఎక్కడికి రమ్మన్నా మేము అక్కడికి వస్తాం.. బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. ఇకపై బీఆర్ఎస్ నాయకుల అవినీతి చిట్టాను ఒక్కొక్కటిగా బయటపెడతామని హెచ్చరించారు.సంగారెడ్డి అభివృద్ధిపై సైతం చింతా ప్రభాకర్‌కు కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. ఐఐటీ, ఇంటింటికీ మంజీరా నీరు, సంగారెడ్డి--లింగంపల్లి నాలుగు లేన్ల రహదారి, ప్రభుత్వ పాలిటెక్నిక్, అగ్రికల్చర్, పీజీ కాలేజీల ఏర్పాటు, కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్ల అందజేత వంటి కార్యక్రమాలను జగ్గారెడ్డి చేపట్టారని తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి జగ్గారెడ్డితోనే సాధ్యమైందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా, గుర్తుకు వచ్చే పేరు జగ్గారెడ్డిదేనని వివరించారు. ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు జగ్గారెడ్డి అని గుర్తు చేశారు. సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లె సత్యనారాయణ, కూన సంతోష్, షఫీ హాఫీజ్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఉద్యోగ సంఘాల నాయకుల పిలుపు



లోకల్ గైడ్ /సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మంగళవారం సంగారెడ్డి సంఘ భవన్‌లో జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్, కార్యదర్శి జె. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్ కోశాధికారి ధనరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే సంగారెడ్డి జిల్లా టీఎన్జీఓఎస్ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి వేల్పూరు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలు ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలు, సర్వీస్ సంబంధిత సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ఇతర అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. దాస్య నాయక్ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఆరోగ్య భద్రత కొరకు ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ప్రమోద్, యాదవ రెడ్డి, విజయ్ తదితరులు సమావేశంలో పాల్గొని నాల్గవ తరగతి ఉద్యోగులకు సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో పలువురు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చాతి నొప్పి, శ్వాస సంబంధించిన సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయరాదు.

వరంగల్ మెడికవర్ వైద్యుల సూచనలు..




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు12(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ,చాతి నొప్పి,శ్వాస తీసుకోవడంలో సమస్య వంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని మెడికవర్ వైద్యులు డాక్టర్ సంతోష్,శ్రావణ్, షఫీలు సంయుక్తంగా హెచ్చరించారు. మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో యాంజియోగ్రఫీ, గుండె రక్తనాళాల్లో బ్లాకేజీలను గుర్తించడంలో దాని ప్రాముఖ్యత, అలాగే సకాలంలో గుండె పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. సంతోష్, డా. శ్రవణ్, డా. షఫీ పాల్గొని యాంజియోగ్రఫీ కి సంబంధించిన ముఖ్యమైన విషయాలను వివరించి, గుండె ఆరోగ్యంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.వైద్యులు యాంజియోగ్రఫీ అంటే ఏమిటి, అది ఎందుకు చేస్తారు, ఎలాంటి పరిస్థితుల్లో చేయించుకోవాల్సి వస్తుందో వివరించారు. ఛాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గుండె వైద్యులను సంప్రదించాలని సూచించారు.గుండె రక్తనాళాల్లో బ్లాకేజీలను ముందుగానే గుర్తించడం ద్వారా సరైన సమయంలో చికిత్స అందించి తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు. యాంజియోగ్రఫీ చేయాలా వద్దా అనే నిర్ణయం రోగి లక్షణాలు, వైద్య చరిత్ర, ప్రమాద కారకాలు మరియు ఇతర గుండె పరీక్షల ఫలితాల ఆధారంగా తీసుకుంటారని వివరించారు. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, ధూమపానం, కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర, శారీరక శ్రమ తక్కువగా ఉండటం వంటి ప్రమాద కారకాలు ఉన్నవారు తమ గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైద్యులు సూచించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, అవసరమైనప్పుడు కార్డియాలజిస్టును సంప్రదించడం ద్వారా గుండె సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని తెలిపారు. కొన్నిసార్లు గుండెపోటు స్పష్టమైన లక్షణాలు లేకుండానే రావచ్చని వైద్యులు హెచ్చరించారు. కొంతమందిలో గుండె రక్తనాళాల్లో తీవ్రమైన బ్లాకేజీ లు ఉన్నప్పటికీ సాధారణ లక్షణాలు కనిపించకపోవచ్చు. అందువల్ల లక్షణాలు లేవని నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన సమయంలో గుండె పరీక్షలు చేయించుకోవడం ద్వారా దాగి ఉన్న గుండె సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ సెంటర్ హెడ్ నమ్రత,ఆసుపత్రి సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచుల ఫోరం





తుర్కపల్లి, ఆగస్టు 11( లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి జర్నలిస్టు దుగ్యాల రవికుమార్ మరణించడంతో ఆయన కుటుంబానికి 40 వేల రూపాయలు, ప్రజాతంత్ర జర్నలిస్టు ముత్రాజుపల్లి చంద్రం ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేష్, బొత్త రాములు, ధూప్ సింగ్ నాయక్ ,రాజారాం నాయక్, సీతరాజు, సుధాకర్ నాయక్, సంతోష్ రెడ్డి, గుండా సిద్దులు, సతీష్ కుమార్, సోన్నాయిల రఘు, రజిని సురేందర్ నాయక్, కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్, డొంకన రేణుక వెంకటేష్, పాంగల పవనిత బాలకృష్ణ ,పిఏసిఎస్ డైరెక్టర్లు గుగులోతు హనుమంతు నాయక్, పల్లె పహాడ్ ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

## కష్టపడ్డవారికి పదవులు దక్కాలి

## అధిష్ఠానం ఇచ్చిన అన్ని పనులు విజయవంతం చేశాను

టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య

ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తో సమావేశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.కాంగ్రెస్ పార్టీకోసం తీవ్రంగా శ్రమించానని, కష్టపడ్డవారికి పదవులు దక్కాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య అన్నారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20 ఏండ్ల నుంచి అధిష్ఠానం ఏ పని అప్పజెప్పినా తీవ్రంగా శ్రమించి, కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ పనిచేసినట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఇన్ చార్జిగా అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి జిల్లా, మండల అధ్యక్షుల ఎంపికలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీ పథకాన్ని నీరు గార్చే ప్రయత్నంలో ఉన్న సమయంలో ప్రతీ నియోజవకర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి అవగాహన కార్యక్రమాలు కల్పించి, గ్రామ పంచాయతీ తీర్మాణాలు పంప్పించి, వాటి ప్రతులను హైకమాండ్ కు పంపించామని పేర్కొన్నారు. అదే సమయంలో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ తెలంగాణ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పర్యటించి, ఉపాధి కూలీలతో ఏర్పాటుచేసిన సమావేశాలను విజయవంతం చేశామని చెప్పారు. అనంతరం ములుగు నియోజవకర్గంలో మండల, పట్టణ, జిల్లా అధ్యక్షుల ఎంపికలో తాను కీలకంగా పనిచేశారని చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుంగతుర్తి నియోజవకర్గంలో బీఎల్ఓల అబ్జర్వర్ గా అధిష్ఠానం నియమించగా, ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, నియమించినబడిన వారికి అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతం చేశామని అన్నారు. దీంతో ఏఐసీసీ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్



సిద్దిపేట, ఆగస్టు 11(లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా పరిధిలోని గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 5, 6, 7, 8, 9వ తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ తెలిపారు. ఈ నెల 13న ఉదయం 10:30 గంటలకు సిద్దిపేట ×ఖాజ హాల్‌లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ ప్రతులను తీసుకుని హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు మార్కుల మెమో, కులం--ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, స్టడీ/బోనఫైడ్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హత, అందుబాటులో ఉన్న సీట్ల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

## కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సునార్కని రాంబాబు



ములుగు, లొకల్ గైడ్ ప్రతినిధి :-ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కన్నాయిగూడెం మండలం చింతగూడెం గ్రామానికి చెందిన సునార్కని రాంబాబు ను కన్నాయిగూడెం కాంగ్రేస్ పార్టీ ఎస్సిసెల్ మండల అధ్యక్షులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంత్రివర్యులు సీతక్క, జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షులు మాట్టేవాడ తిరుపతి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సునార్కని రాంబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మూడవసారి ఎస్సిసెల్ మండల అధ్యక్షులుగా అవకాశం ఇచ్చిన మంత్రి సీతక్కకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతను నిత్యం ప్రజా సేవకే అంకితం చేసి కాంగ్రేస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో ముందుకు వెళ్తా అని మాట ఇచ్చారు, నా ఎన్నికకు సహకరించిన జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్,యువనేత కుంజ సూర్య , కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు జాడి రాంబాబు, జిల్లా సీనియర్ నాయకులు ఎండీ అప్సర్ పాషా,గ్రంధాలయల చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి,జిల్లా కార్యదర్శి బొల్లె భాస్కర్, కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, మాజీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్ కు నా ఎన్నికకు సహకరించిన కన్నాయిగూడెం మండల జిల్లా కాంగ్రేస్ నాయకులకు, మండల కాంగ్రేస్ నాయకులకు, యూత్ నాయకులకు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులకు,సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**జీవో 641ను వెంటనే రద్దు చేయాలి**

**హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తాళ్ల మహేందర్ గౌడ్**



కొత్తూరు ఆగస్టు 11 (లోకల్ గ్రైడ్)కొత్తూరు: గ్రామీణ ప్రాంతాలను కాలుష్య కోరల్లోకి నెట్టే విధంగా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం సరికాదని హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తాళ్ల మహేందర్ గౌడ్ అన్నారు. ప్రజలకు ఉపాధి,అభివృద్ధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం..వారి ఆరోగ్యానికి ముప్పు కలిగించే నిర్ణయాలు తీసుకోవడం దురదృష్టకరమన్నారు. సిద్ధాపూర్‌లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో కొత్తూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా,నిరసన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తాళ్ల మహేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. డంపింగ్ యార్డు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నాటి నుంచి సిద్ధాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు,గిరిజన తండాల వాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి వనరుల కల్పన కోసం భూములను కేటాయిస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా డంపింగ్ యార్డు ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. చెత్త డంపింగ్ యార్డు కారణంగా పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తాళ్ల మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని జీవో నంబర్ 641ను రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు, ప్రజా ఉద్యమం కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్,కోస్గి శ్రీనివాస్,సోమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి,నాయకులు శ్రీశైలం గౌడ్,ఎరుకలి విష్ణుమూర్తి,బండి శ్రావణ్, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్




కామారెడ్డి జిల్లా, ఆగస్టు 11 లోకల్ గైడ్గ్రామపంచాయతీ సమగ్ర ప్రణాళికలో ప్రజల అవసరాలకు ప్రాధాన్యంచెయూత సామాజిక భద్రతా పింఛన్ల దరఖాస్తుల పరిశీలన, నమోదు వేగవంతం చేయాలిఇందిరమ్మ ఇళ్లు, జలశ్రీ కార్యక్రమాలను ప్రణాళికలో భాగంగా అమలు చేయాలి16వ ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించాలిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్కామారెడ్డి గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. 2026--,2027- 2028--29 ఆర్థిక సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని మూడు సంవత్సరాల కాలానికి గ్రామపంచాయతీల సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, విద్య, ఆరోగ్యం, ఉపాధి, నీటి సంరక్షణ తదితర ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.చెయూత పింఛన్ల దరఖాస్తుల నమోదుచెయూత సామాజిక భద్రతా పింఛన్లకు సంబంధించి ఏడు రకాల పింఛన్లకు అర్హులైన వారి నుంచి వచ్చిన దరఖాస్తులను గ్రామస్థాయిలో స్వీకరించి, అర్హతలను పరిశీలించి, సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా పారదర్శకంగా దరఖాస్తులను పరిశీలించాలని, అర్హత కలిగిన వారికి నిబంధనల మేరకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యంగ్రామపంచాయతీ సమగ్ర ప్రణాళికలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, లబ్ధిదారులకు అందించాల్సిన సహకారం, నిర్మాణ పురోగతి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.జలశ్రీ కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణజలశ్రీ కార్యక్రమం కింద వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలకు గ్రామపంచాయతీ ప్రణాళికల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.చెరువులు, కుంటలు, కాలువలు, ఇంకుడు గుంతలు, పొలాల కుంటలు, భూగర్భ జలాల పునర్భరణకు సంబంధించిన పనులను గ్రామ అవసరాలకు అనుగుణంగా గుర్తించి ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. ప్రతి చుక్క వర్షపు నీటిని సంరక్షించే విధంగా గ్రామస్థాయిలో చర్యలు చేపట్టాలని అన్నారు.16వ ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించాలి16వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామపంచాయతీలకు అందుబాటులోకి వచ్చే నిధులను గ్రామాల ప్రాధాన్యత అవసరాలకు అనుగుణంగా, నిబంధనల మేరకు వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.గ్రామపంచాయతీ సమగ్ర ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, గ్రామ సభల ద్వారా అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. రూపొందించిన ప్రణాళికల అమలును అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు సంస్థల కలెక్టర్ యన్ వై గిరి. డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి. డిపిఓ మురళి. సీఈవో చందర్. ఎంపీడీవోలు ఎంఈఓ లు స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\